RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com

Ashish Media Services (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Cell : 9553256199

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 12 || సంచిక : 304 || ఆదిలాబాద్ || బుధవారం, ఏప్రిల్ 30, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# మిస్ వరల్డ్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

- ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడండి
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో మే 10 నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన సూచించారు.

మిస్ వరల్డ్ -2025 ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్‌లో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. విభాగాలవారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. హైదరాబాద్‌లో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మిస్ వరల్డ్-2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు.





# పాక్‌ను దెబ్బకు దెబ్బ తీయాలి

- ప్రధాని మోదీ నివాసంలో కీలక సమావేశం
- ఒకవేళ పాక్ కవ్వింపులకు పాల్పడితే రక్షణ పరంగా ఎలా తిప్పికొట్టాలి
- ఓ వైపు రక్షణ పరంగా దెబ్బకొడుతూనే.. దౌత్య పరంగా ప్రపంచ దేశాల ఎదుట పాకిస్తాన్‌ను ఇరుకున పెట్టేలా ఎలా దెబ్బకు దెబ్బ తీయాలి

# రిటైర్డు ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

## టాప్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్ల రాష్ట్ర స్థాయి మహా ధర్నా

హైదరాబాద్, ఏప్రిల్ 29 (వుదయం పతినిధి): తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహా ధర్నా రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి సంధానకర్తగా వ్యవహరించారు. ధర్నా శిబిరాన్ని టిజిఇజేయేసీ ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు ప్రారంభిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల, టీచర్ల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 27 డిపార్ట్ మెంట్ల సమస్యల పరిష్కారానికి డిపార్ట్మెంట్ వారిగా డిమాండ్లకు సమాధానం ఇవ్వమంటే ఇప్పటికి 9 డిపార్ట్మెంట్స్ నోటు పంపించాయన్నారు.

మిగతా 6లో

"Bless the Lord, O my soul, and forget not all his benefits:" Psalm 103:2

**Invitation**
of Retirement Celebration

location

Date: 02-05-2025 Time : 10 : 00 AM
Venue: Dharani Function Hall, Opp. DCP Office, ACC, Mancherial
Invited By : Ch. David Living Stone (Son) - Cell: 6281685853



Smt. & Sri Chiluvery Sujatha - Mani Kumar

Program Sheet :

10:00 to 10:10 am - Welcome Speech, & Prayer, Songs
10:10 to 10:40 am - Message
10:40 to 10:45 am - Song & Prayer
10:45 to 11:10 am - Manikumar Sir Documentary
11:10 to 11:40 am - Testimonies ( 4 Persons)
11:40 to 11: 50 am - Cake Cutting
11:50 to 12:15 pm - Felicitaition of Mani Kumar Sir (Sanmanam)
12:15 to 12:25 pm - Maikumar Sir Speech
12:25 to 12:30 pm - Vote of Thanks
Followed By Lunch

Thank You for Joining Us to Celebrate.




**పదవీ విరమణ శుభాకాంక్షలు**

మాకు అత్యంత ఆత్మీయులు, మృదుస్వభావి, స్నేహశీలి,
మా బావ శ్రీ చిలువేరి మణికుమార్ గారు ప్రభుత్వ సర్వీసులో
అంచెలంచెలుగా ఎదిగి తన కర్తవ్యాన్ని త్రికరణ శుద్ధిగా నిర్వర్తించి,
సమాజానికి తన వంతు సేవను అందించి నేడు ప్రధాన ఉపాధ్యాయులుగా
పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా అందుకోండి ఆత్మీయ అభినందనలు.

**శ్రీ చిలువేరి మణికుమార్**
ప్రధాన ఉపాధ్యాయులు గారికి
UPS, పర్దనపల్లి, మంచిర్యాల జిల్లా (Old School)
UPS, జామ్ని, కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా



శ్రీ సిరికొండ ఆనందం
B.A.,
సీనియర్ మైనింగ్ సర్దార్ - సింగరేణి కాలరీస్
శ్రీరాంపూర్, మంచిర్యాల జిల్లా

శ్రీ డా॥ సిరికొండ అగస్టీన్
B.A., L.L.B., M.C.J.,
వుదయం దినపత్రిక ఎడిటర్ హైదరాబాద్

శ్రీ సిరికొండ కృపాకర్
B.A.,
S&PC Dept. సింగరేణి కాలరీస్,
శ్రీరాంపూర్, మంచిర్యాల జిల్లా

GradsUniverse
INTERNATIONAL EDUCATION CONSULTANCY

**STUDY ABROAD**

TOP GLOBAL DESTINATTIONS



FREE
- Free IELTS coaching
- Free Counselling

FOR MORE INFO

+91 6301726400
www.gradsuniverse.com
RTC X Road , Hyderabad
gradsuniverse
Follow us!




**పదవీ విరమణ శుభాకాంక్షలు**

అంకిత భావంతో నాలుగు దశాబ్దాలుగా ప్రధాన ఉపాధ్యాయులుగా ఎలాంటి మచ్చ లేకుండా
ఎన్నో మన్ననలు, ప్రశంసలు పొందుతూ సేవలందించి తేదీ 30 ఏప్రిల్ 2025న
పదవీ విరమణ పొందుతున్న చిలువేరి ముద్దుబిడ్డ శ్రీ చిలువేరి మణికుమార్
నిగర్వి, ప్రేమ కలిగిన నిరాడంబరుడు, ప్రత్యక్షంగా, పరోక్షంగా, మా కుటుంబానికి మణిదీపమై సేవలందించిన
మా సోదరుడు శ్రీ చిలువేరి మణికుమార్ ప్రధాన ఉపాధ్యాయులు గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతున్నాము.

**శ్రీ చిలువేరి మణికుమార్** ప్రధాన ఉపాధ్యాయులు గారికి

UPS, పర్దనపల్లి, మంచిర్యాల జిల్లా (Old School)
&
UPS, జామ్ని, కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా

మీ సోదరులు :



శ్రీ చిలువేరి రామస్వామి
రిటైర్డ్ ఉద్యోగి ఐసిడిఎస్ డిపార్టుమెంట్

శ్రీ చిలువేరి రాజబాబు
Rtd. S.I. కొమురంభీం ఆసిఫాబాద్

శ్రీ చిలువేరి జాషువా
ల్యాబ్ టెక్నీషియన్ మెడికల్ డిపార్టుమెంట్
గోదావరి ఖని, పెద్దపల్లి జిల్లా

శ్రీ చిలువేరి జగ్జీవన్
అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డిఆర్‌డిఏ
మంచిర్యాల జిల్లా

**అభినందనలతో చిలువేరి కుటుంబ సభ్యులు**

## సంపాదకీయం

# సిరులొలికిస్తున్న సింగరేణి

కోలిండియా సహా దేశవ్యాప్తంగా ఉన్న ఇతర బొగ్గు ఉత్పత్తి సంస్థలు వేటిల్లో లేని విధంగా ఉద్యోగులకు ఏటేటా లాభాల్లో వాటా అందజేస్తున్న ఏకైక సంస్థ సింగరేణి. ఆర్థిక సంవత్సరం పూర్తి అయి దసరా సీజన్ వచ్చిందంటే సింగరేణి ప్రాంతంలో లాభాల బోనస్ ఒక హాట్ టాపిక్. రాష్ట్ర ప్రభుత్వం వాటా ప్రకటించగానే ఇక రాష్ట్రవ్యాప్తంగా అది చర్చనీయాంశం. లాభాల ప్రకటన వాటా నిర్ణయం అన్నింటికీ కీలకం ఉత్పత్తి లక్ష్యసాధన.ప్రతి సంవత్సరం లాగే గత ఆర్థిక సంవత్సరం 2024 -25 లోనూ లక్ష్యానికి చేరువగా ఉత్పత్తి, రవాణా సాధించింది. సింగరేణిలోనే 202324 గత ఆర్థిక సంవత్సరం రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించగా ఈసారి ప్రతికూల పరిస్థితుల్లోనూ సిఎండి సమర్థనాయకత్వం రాష్ట్రప్రభుత్వ సహకారంతో అంతకుమించి లాభాలు రానున్నట్లు అంచనా.అదే జరిగితే ఈసారి కూడా బొగ్గుబాయి ఉద్యోగులు భారీగా లాభాల బోనస్ పొందనున్నారు. 1889లో బ్రిటిష్ నైజాం సర్కార్ సంయుక్తంగా దక్కన్ కంపెనీగా ప్రారంభమై 1920 డిసెంబర్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీగా రూపాంతరం చెందింది. తెలంగాణ మాగానాల్లో పురుడు పోసుకొని తెలంగాణ చరిత్రలో ఒక భాగమై.. ఉద్యోగులకు కన్నతల్లి కంటే ఎక్కువగా గుర్తింపుపొందింది. తన 136 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో అనేక విజయాలు సాధిస్తూ రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వరంగ సంస్థగా లాభాల్లో కొనసాగుతున్నది. సంస్థ ప్రారంభం నాటినుండి ఎన్నో లక్షల మందికి ఉపాధి కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు, డివిడెంట్లు, రాయల్టీల రూపకంగా ఆదాయాన్ని సమకూరుస్తూ అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తుంది.కాలానుగుణంగా యాంత్రీకరణను సద్వినియోగ పరుచుకుంటూ నేటికీ ప్రత్యక్షంగా 40 వేల మందికి, పరోక్షంగా మరో 30 వేల మందికి పైగా ఉపాధి కల్పిస్తూ తెలంగాణ కొంగుబంగారంగా నిలుస్తున్నది సింగరేణి. కేవలం ఉపాధి కల్పించడం మాత్రమే కాదు ఏటేటా లాభాల వాటగా సింగరేణి ఆర్జిస్తున్న లాభాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగులకు వాటా చెల్లిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతుంది. దివాలా స్థితినుంచి లాభాల్లోకి 1990 దశకంలో సింగరేణి మనగడకు సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. రెండుసార్లు బిఐఎఫ్ఆర్ వరకు వెళ్లి దాదాపుగా సంస్థ మూసివేత పరిస్థితిలు నెలకొన్నాయి.

అప్పుడు కేంద్ర ప్రభుత్వం అప్పటి కేంద్ర మంత్రి, పెద్దపల్లి ఎంపీ 'కాకా' గడ్డం వెంకటస్వామి 1000 కోట్ల అప్పుగా అందించి సంస్థ నిలదొక్కుకునేందుకు అండగా నిలిచింది. అనతికాలంలోనే అప్పును వడ్డీతో సహా తిరిగి చెల్లించడమేకాక లాభాల్లోకి అడుగిడింది సింగరేణి.అయితే అప్పటి రాష్ట్ర సర్కారు అకారణ సమ్మెలతో సంస్థ మనుగడకే కష్టం, సంస్థకు లాభాలు వస్తే అందులో వాటా చెల్లిస్తామన్న ప్రకటనను సీరియస్‌గా తీసుకున్న సింగరేణి ఉద్యోగులు ఒక కుటుంబంగా శ్రమించి మూసివేతకు దగ్గరపడ్డ సంస్థను 1998-1999 ఆర్థిక సంవత్సరానికి లాభాల్లోకి తీసుకొచ్చారు. దీంతో అప్పటి యూనియన్ నాయకులు రాష్ట్రప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఒత్తిడి చేయడంతో తొలిసారి 10% లాభాల బోనస్ 1999 నుంచి ప్రారంభమైంది. ఇక నాటినుంచి ఏటేటా లాభాలు ఆర్జిస్తూ ఉద్యోగులకు కంపెనీ లాభాల్లో రాష్ట్రప్రభుత్వం అంగీకారంతో వాటా శాతం పెంచుతూ ముందుకు సాగుతుంది సింగరేణి.సిఎండిగా తొలి ఏడాది లక్ష్యం సాధన, ఉద్యోగులకు భారీగా లాభాల బోనస్ 2024 జనవరిలో అప్పటివరకు సంస్థ డైరెక్టర్‌గా కొనసాగుతున్న బలరాం నాయక్ (ఐఆర్ఎస్)ను సింగరేణి సిఎండిగా ఎంపిక చేసింది కాంగ్రెస్ సర్కార్. అప్పటికే డైరెక్టర్‌గా సంస్థ అభివృద్ధికి లక్ష్యసాధనకు తీవ్రంగా కృషిచేసిన బలరాం నాయక్ నాయకత్వంలో తొలి ఏడాదిలోనే సింగరేణి సంస్థ 2023 2024 ఆర్థిక సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడమే కాక భారీగా లాభాలను ఆర్జించింది. రూ. 4701 కోట్ల నికర లాభాలు ఆర్జించి అందులో రూ. 2289 కోట్లు సంస్థ విస్తరణకు పక్కకుపెట్టి మిగిలిన రూ. 2412 కోట్లలో 33% ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వ అంగీకారంతో లాభాల బోనస్ చెల్లించింది.2023- 2024 ఆర్థిక సంవత్సరం కేవలం మూడు నెలలు సిఎండిగా ఉన్నా ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధనలో కీలకంగా వ్యవహరించిన బలరాం నాయకత్వంలోని సింగరేణి సంస్థ 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నులను ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించింది. కాగా వాతావరణ ప్రతికూల పరిస్థితులు ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ప్రారంభంలో ఆటంకాలు ఎదురయ్యాయి. ఉత్పత్తి కీలకమైన ఓపెన్ కాస్ట్ గనుల్లో చాలారోజులు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడం, సరైన వర్కింగ్ ప్లేస్‌లు లేకపోవడంతో కేవలం 69.01% మాత్రమే ఉత్పత్తిని సాధించింది. సత్ఫలితాలు ఇచ్చిన సిఎండి బలరాం క్షేత్రస్థాయి పర్యటనలు ఈసారి బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యసాధనలో నెలకొన్న ప్రతికూల పరిస్థితులను అధిగమించేందుకు ఆర్థిక సంవత్సరం చివరి దశలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ స్వయంగా రంగంలోకి దిగారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించారు. నేరుగా ఉద్యోగుల వద్దకే వెళ్లి వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకొని ఉత్పత్తి లక్ష్యసాధన తద్వారా సంస్థ మనుగడపై అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తి నింపారు.ఆయన క్షేత్రస్థాయి పర్యటనల సత్ఫలితాల కారణంగానే సంస్థ టార్గెట్ 72 మిలియన్ టన్నుల ఉత్పత్తికి ఆమడ దూరంలో ఉండాల్సిన పరిస్థితి నుంచి 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో దాదాపుగా 96% ఉత్పత్తి సాధించిగలిగింది. బొగ్గు ఉత్పత్తిలో కొద్దిగా వెనుకబడ్డప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం లాభాలలో విషయంలో ఎలాంటి డోకా లేదు. గత ఆర్థిక సంవత్సరం రూ. 4701 కోట్లు లాభాలు రాగా, ఈసారి అంతకు మించి 5వేల కోట్ల పైనే సంస్థ లాభాలు ఆర్జించనున్నట్లు అందులో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా సింగరేణి ఉద్యోగులు భారీగా లాభాల వాటా పొందనున్నట్లు అంచనా.రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో సింగరేణి విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సంపూర్ణ సహకారాలతో సింగరేణికి రావాల్సిన బకాయిలలో రూ. 1200 కోట్లు సాధించడమే కాకుండా సంస్థ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నారు బలరాం నాయక్. 2016 లోనే నైనీ బ్లాకు వేలంలో దక్కించుకొని ప్రారంభానికి మీనమేషాలు లెక్కిస్తున్న దశలో స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఒడిశా ప్రభుత్వంతో చర్చలు జరిపి స్వల్పకాలంలోనే అన్ని రకాల అనుమతులతో ఇటీవలే ప్రారంభించారు. ఏటా కోటి టన్నుల ఉత్పత్తి లక్ష్యసాధనతో దాదాపుగా 38 ఏళ్లు నైనీ బ్లాక్ కొనసాగునుంది. సింగరేణి పరిధిలో ఇంకా 150 ఏళ్లకు సరిపడ బొగ్గు నిక్షేపాలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఇతర బ్లాక్స్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో బొగ్గు బ్లాక్‌లు వేలంలో దక్కించుకొని సంస్థ విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం


Dada Saheb Phalke Award

సమకాలీన సమాజంలో సినిమా ఒక అత్యంత ప్రాముఖ్యత గల అంశం. అనాదిగా ప్రదర్శిత మౌతున్న కళారూపాలు, నాటకాలు, నృత్యాలు, కథాకాల క్షేపాలు, బొమ్మలాటలు, కవితలు వంటి ఎన్నో కళలను ఒకటిగా మేళవించి, ఒకే సమయంలో ప్రేక్షకుల ముందుంచగల అపూర్వ సృష్టి సినిమా. ఇది పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం వల్లనే సాధ్యమయ్యింది. భారత దేశంలో చలన చిత్ర చరిత్రతో దాదా సాహెబ్ కు విడదీయరాని బంధం, అను బంధం ఉన్నాయి. 1904లో మొట్ట మొదటిసారి భారతదేశంలో "విదేశాలనుండి తెచ్చిన The Life of Christ ' (క్రీస్తు జీవితం) అనే చిత్రాన్ని ఒక చేతితో త్రిప్పే ప్రొజెక్టర్‌పై చూపించారు. ఆ సినిమాను మళ్ళీ మళ్ళీ చూసిన దాదాసాహెబ్ ఫాల్కేలో స్వయంగా సినిమా తీయాలనే కోరిక బలపడింది. ' ABCD of Cinematography ' అనే పుస్తకాన్ని ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేశాక, 1912లో ఇంగ్లాండు వెళ్ళి దాదాసాహెబ్ ఒక కెమెరాను ఇతర పరికారాలనూ కొని వాటిని ఉపయోగించడం నేర్చుకొన్నాడు. వాటితో ఆయన 1912లో తీసిన 'రాజా హరిశ్చంద్ర' భారతదేశపు మొదటి చలనచిత్రం. ఇది 1913 మే 17న విడుదల అయ్యింది. భారత దేశంలో చలన చిత్ర రంగం ఆవిష్కారానికి ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం. అలా ఒక అంకిత స్వభావుడి అరుదైన కృషి, జిజ్ఞాసల ఫలితంగా భారత దేశంలో సినీ చరిత్ర ప్రారంభం అయింది. సంగీతం, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, మాజిక్, మౌల్డింగ్ వంటి అనేక రంగాలలో ఆరితేరిన ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే భారతీయ చలనచిత్ర పితా మహుడు కాగలిగాడు.

### దాదా సాహెబ్ ఫాల్కేగా గణుతికెక్కాడు

దాదాసాహెబ్ ఫాల్కే శతజయంతి సందర్భంగా 1969 లో దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భారతీయ సినిమా రంగంలో గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం అది. భారతీయ చిత్ర వికాసంలో ఎనలేని కృషి చేసి, అద్భుత ప్రతిభా పాటవాలను కనబరిచే అతి కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే లభించే గౌరవం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు. ఒక సంవత్సరానికి సంబంధించిన పురస్కారం మరుసటి ఏడాది చివర్లో ఇచ్చే జాతీయ సినిమా అవార్డుల తోపాటు ఇస్తారు. నటీనటులు, సంగీత దర్శకులు, ఛాయాగ్రాహకులు, నేపథ గాయకులు, పాటల రచయితలు, దర్శకులు, నిర్మాతలు అలా చలన చిత్రాభివృద్ధికై విశిష్టంగా కృషి చేసిన ఎవరైనా ఈ అవార్డుకు అర్హులే. అంతటి విశిష్ట సేవ చేసిన చాలా అరుదైన వ్యక్తులు మాత్రమే పొందే బిరుదు ఈ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు.

1969లో మొట్టమొదటి సారిగా ప్రకటించిన ఈ పురస్కారాన్ని నటీమణి దేవికా రాణికి అంద చేశారు. ఆ తర్వాత కాలంలో పృధ్వీ రాజ్ కపూర్, రూబీ మేయర్స్, బి.యన్ సర్కార్ లాంటి వాళ్ళకు ఈ అవార్డ్ అందచేశారు. కానీ మొట్టమొదటగా ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారు బియన్ రెడ్డిగా పిలవబడే బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి. తెలుగు వారే కాదు భారతదేశం గర్వించదగ్గ సినిమా లైన "మల్లీశ్వరి", "బంగారు పాప" లాంటి అత్యుత్తమ సినిమాలు రూపొందించిన బి.ఎన్.రెడ్డి సోదరుడైన మరో బి.ఎన్ రెడ్డి కూడా ఈ పురస్కారాన్ని పొందడం విశేషం. బిఎన్ రెడ్డి లతో పాటు ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారిలో పైడి జైరాజ్, ఎల్వీ ప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు, డి.రామా నాయుడు, కె. విశ్వనాథ్ ఉన్నారు. సత్యజిత్ రే, అదూర్ గోపాల కృష్ణన్, మృణాళ్ సేన్, శ్యాం బెనగల్, తపన్ సిన్హా, శాంతారాం, హృషికేష్ ముఖర్జీ లాంటి దర్శకులు, శివాజీ గణేశన్, దిలీప్ కుమార్, రాజ్ కుమార్ లాంటి నటులు, మన్నాడే, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే లాంటి నేపథ్య గాయకులు ఈ అవార్డు గ్రహీతలుగా ఉన్నారు.

1969లో నటి దేవికా రాణితో ప్రారంభించిబీ 1970లో బి.ఎన్.సర్కార్, నిర్మాతబీ 1971లో పృథ్వీరాజ్ కపూర్, నటుడుబీ1972లో పంకజ్ మల్లిక్, సంగీత దర్శకుడుబీ 1973లో సులోచనబీ1974లో బి.ఎన్.రెడ్డి, దర్శక నిర్మాతబీ1975లో ధీరేన్ గంగూలీ, నటుడుబీ1976లో కానన్ దేవి, నటిబీ1977లో నితిన్ బోస్, దర్శకుడుబీ1978లో ఆర్.సి.బోరల్, స్క్రీన్ ప్లేబీ1979లో సోహ్రాబ్ మోడి, దర్శకనిర్మాతబీ 1980లో పైడి జైరాజ్, దర్శకుడు, నటుడుబీ 1981లో నౌషాద్, సంగీత దర్శకుడుబీ 1982లో ఎల్.వి.ప్రసాద్, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1983లో దుర్గా ఖోటే, నటిబీ 1984లో సత్యజిత్ రే, దర్శకుడుబీ 1985లో వి.శాంతారాం, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1986లో -

బి.నాగిరెడ్డి, నిర్మాతబీ1987లో రాజ్ కపూర్, నటుడు, దర్శకుడుబీ1988లో అశోక్ కుమార్, నటుడుబీ1989లో లతా మంగేష్కర్, గాయనిబీ 1990లో - అక్కినేనినాగేశ్వర రావు, నటుడుబీ 1991లో భాల్జీ ఫెండార్కర్, గాయకుడు, సంగీత దర్శకుడుబీ1992లో భూపేన్ హజారికా, గాయకుడు, సంగీత దర్శకుడుబీ 1993లో మజ్రూహ్ సుల్తాన్‌పురి, పాటల రచయితబీ1994లో దిలీప్ కుమార్, నటుడు, గాయకుడుబీ 1995లో రాజ్ కుమార్, నటుడు, గాయకుడుబీ1996లో శివాజీ గణేశన్, నటుడుబీ 1997లో ప్రదీప్, పాటల రచయితబీ1998లో బి.ఆర్.చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ 1999లో హృషీకేష్ ముఖర్జీ, దర్శకుడుబీ 2000 లోఆషా భోంస్లే, గాయనిబీ2001లో యష్ చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ2002లో దేవానంద్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2003లో మృణాల్ సేన్, దర్శకుడుబీ2004లో అదూర్ గోపాలక్రిష్ణన్, దర్శకుడుబీ 2005లో శ్యాం బెనగళ్, దర్శకుడుబీ 2006లో తపన్ సిన్హా, దర్శకుడుబీ 2007లో మన్నా డే, గాయకుడుబీ 2008లో వి.కె.మూర్తి, ఛాయాగ్రాహకుడుబీ 2009లో డి.రామానాయుడు, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 2010లో కైలాసం బాలచందర్, దర్శకుడుబీ 2011లో సౌమిత్ర చటర్జీ, నటుడుబీ 2012లో ప్రాణ్, నటుడుబీ 2013లో గుల్జార్, నటుడుబీ 2014లో శశికపూర్, నటుడుబీ 2015లో మనోజ్ కుమార్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2016లో కె.విశ్వనాథ్, నటుడు, దర్శకుడు,

నిర్మాతబీ 2017లో వినోద్ ఖన్నాబీ2018లో అమితాబ్ బచ్చన్‌బీ 2019లో రజనీకాంత్, 2020లో ఆశా పరేఖ్, 2021లో రజనీకాంత్, 2022లో వహీదా రెహమాన్, 2023లో రేఖ, 2024లో షా రుఖ్ ఖాన్


రామ కిష్టయ్య సంగన భట్ల...

# సాగునీటి వివక్షతపై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హెూదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపు లపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939-2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలిసారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవరావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రులయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధిలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు.

కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగా హన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించ బడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు.2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజనీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు-నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు.

12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీషం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంతకాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

# అక్షయ ఫలాన్ని ఇచ్చేది తృతీయ

హిందువుల పండుగలలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నది అక్షయ తృతీయ. వైశాఖ శుద్ధ తృతీయ నాడు చేసే దానాలు దేవతల, పితృదేవతల గురించి చేసే పూజలు, అక్షయ ఫలాన్ని ఇస్తాయని, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. తీర్థ స్నానం, తిలలతో పితృ తర్పణం, ఘట దానం, దైవ పూజలు, ఈ దినాన దానం చేయడం అనాదిగా ఆచరణలో ఉంది. నదీస్నానం దానం, తపం, శ్రాద్ధం, హెూమం చేయాలని వ్రత గ్రంథాలలో ఉంది. అక్షయ తృతీయనాడు పెరుగు అన్నం, విసనకర్రలు, గొడుగులు, పాదుకలు, చెప్పులు, ఉద కుంభం, మున్నగు వాటిని దానం చేయాలని చెప్పబడింది. ఎండలు మెండుగా ఉండే వైశాఖ మాసంలో కుండలలో, జాగ్రత్తగా పెట్టిన నీటిని త్రాగితే, దాహ శాంతి కరంగా ఉండగలదని, మతపెద్దల నిర్ణయానుసారం, నీటితో నిండిన పాత్రలను, కుండలను ( ఉదకుంభ) దానం చేయడం ఆచారంగా మారింది. ఈ రోజున, విష్ణుపూజ లక్ష్మీ నారాయణ రూపంలో చేయాలని, పురుషార్థ చింతామణి యందు పేర్కొనబడింది. గౌరీ పూజ గౌరీ వ్రతం పేరున పూజ చేయడం కొన్ని ప్రాంతాలలో, ఆలయాలలో ఆచారంగా ఉంది. ఆహవనీయ, గార్హపత్య, దక్షిణములు అనబడే త్రేతాగ్నులు పూజింపబడిన కాల మగు 196 వేల మానవ సంవత్సరాల క్రితం త్రేతా యుగానికి, ఇది తొలి రోజుగా, యుగాదిగా భావించబడుతున్నది. వైశాఖ శుక్లపక్ష తదియ బలరామ జయంతిగా పంచాంగాలు పేర్కొంటున్నాయి. తాటిచెట్టును కేతనం మీద నిలుపుకొని, తమకు సాధనమైన, నాగలిని ఆయుధంగా కలిగి, తమను హర్ష కులుగా చేసిన, బలరాముని జయంతి దినమైన, అక్షయ తదియ తెలుగునాట కర్షకుల కార్యకలాపాలకు, ముఖ్య కేంద్రంగా మారింది. అందుకే ఈ ప్రాంతం కర్షకులు, తమ పొలాలలో గృహస్తులు తమ పెరళ్ళలో, ఏ రోజున కూర పాదులు కట్టడం కూడా సనాతన ఆచారంగా మారింది. మహాలక్ష్మికి ప్రీతిపాత్రమైన, అక్షయ తృతీయ నాడు బంగారం కొనుగోలు చేసి,



దాచి ఉంచితే, సంపద ఇతోధికంగా వృద్ధి కాగలదనే విశ్వాసంతో, అక్షయ తృతీయ రోజున, బంగారం కొనడం సాంప్రదాయంగా ఆచరించ బడుతున్నది. "వైశాఖే మాసి రాజేంద్ర, శుక్ల పక్ష తృతీయ కా: అక్షయాసా తిథి: ప్రోక్తా కృత్తికా రోహిణీ యుతా:

అక్షయ తృతీయ సోమ లేదా బుధవారాల్లో అయితే విశిష్టమని, కృత్తిక రోహిణీ నక్షత్రముతో కూడి ఉన్నది అయితే, పర్వం అతి ప్రశస్తం అని భావన. ఈ పర్వం పూర్వాహ్న వ్యాపిని అనీ, వ్రత రాజము చెపు తున్నది. ఇది ఒక గొప్ప పుణ్య దినంగా భావించ బడుతున్నది. ఈనాడు నదీస్నానం, సకల పాప విమోచన కరమని, ఒక పూట భోజనం చేయాలని భక్తుల విశ్వాసం. లక్ష్మి సహిత నారాయణుని, గౌరీ సహిత త్రిలోచనుని, పూజించడం శ్రేష్ఠం తరంగా చెప్పబడింది. పూజ సమయంలో విసనకర్రలు, లడ్డూలు పంచితే వైకుంఠాన్ని, శివ లోకాన్ని పొందగలరని శాస్త్ర వచనం.

:: అక్షయ తృతీయ విశిష్టతలు ::

మన పురాణాలు, పండితులు చెబుతున్న అక్షయ తృతీయ విశిష్టతలు ఎన్నో ఉన్నాయి.

ఈ రోజే మహా విష్ణువు ఆరవ అవతారమైన పరశురాముని జననం. ఈ పవిత్ర దినానే త్రేతాయుగం ప్రారంభమైనదని పండితుల మాట.

గంగమ్మ భువిపై ఉద్భవించిన రోజు ఈ రోజే. అక్షయ తృతీయ నాడే వ్యాస మహర్షి "మహా భారతం" పవిత్ర గ్రంధాన్ని రచన పారంభించిన రోజు.

ఈ రోజే అమ్మ "అన్నపూర్ణ దేవి" అవతరించిన రోజు.అక్షయ తృతీయ పవిత్ర దినాన్నే కుబేరుడు శివానుగ్రహాన్ని పొంది మహలక్ష్మి ద్వారా అనంత సంపదను పొంది సంరక్షకుడిగా నియమింప బడ్డాడు.

శ్రీకృష్ణుడు ద్రౌపదిని దుశ్శాసన దుశ్చర్య నుండి కాపాడిన దినం. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడైన కుచేలుడు తెచ్చిన అటుకులను ఆరగించి అపార సంపదను అనుగ్రహించిన రోజు.

సూర్య భగవానుడు అజ్ఞాత వాసంలో పాండవులకు "అక్షయపాత్ర"ను ఇచ్చినరోజు.ఆదిశంకరుల వారు ఓ పేద వృద్ధ జంట లబ్ది కోసం సృష్టిలో తొలిసారి "కనకధారాస్థవం" స్తుతించిన రోజు.ఈ పవిత్ర దినానే, దివ్య క్షేత్రం "బద్రీనాథ్" ఆలయ ద్వారాలు 4 నెలల దర్శన విరామం తర్వాత, పునః దర్శనార్థమై తెరుచుకో బడతాయి. ఏ ఏటికా ఏడు ఒడిషా పూరి రథయాత్ర సంబరాల కొరకు నిర్మించే రథ నిర్మాణం ప్రారంభించే రోజు. ఈరోజే సింహాచలం దివ్యక్షేత్రంలో సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం మరియు చందనోత్సవం ప్రారంభపు రోజు.బృందావనం లోని బంకే బిహారి ఆలయంలో, శ్రీకృష్ణుని పాదాలను దర్శించుకొనే అవకాశం ఒక్క అక్షయ తృతీయ రోజునే దక్కుతుంది.

- రామ కిష్టయ్య సంగన భట్ల...

# రాశి స్విఫ్ట్ పై రైతు సమృద్ధి సదస్సు

**- రీజినల్ మేనేజర్ ప్రదీప్ కుమార్**



బెల్లంపల్లి, ఎప్రిల్ 29( వుదయం ప్రతినిధి) : రాశి సీడ్స్ వారు పత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సు హాజీపూర్ మండల కేంద్రంలో నిర్వహించారు. రైతులను ఉద్దేశించి రాశి కంపెనీ రీజినల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ , టి ఎస్ ఎం ఐలయ్య మాట్లాడుతూ ప్రత్తి పంటలను ఆశించే చీడపీడలు, తెగుళ్ల పై అవగాహన కల్పించారు . అలాగే కొత్త రకమైన రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ ను రైతుల సమక్షం లో ఆవిష్కరించారు. గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడులు పొందిన రైతులను సన్మానించి ప్రశంశ పత్రాలు అందించారు. రైతులు అబ్దుల్లా, కుమార్, వెంకటేష్, తిరుపతి మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ మాకు తొందరగా పంట చేతికొచ్చి రెండవ పంట వేయడానికి అనుకూలంగా ఉందని ,ఎకరానికి 14 నుంచి 18 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందని గడ్డి లేని పంట పొందామని చెప్పారు . ఈ రకం రసం పీల్చే పురుగులను తట్టుకుని ,ప్రత్తి ఏరడానికి సులువుగా ఉందని, పెట్టుబడి ఖర్చు బాగా తగ్గిందని చెప్పారు . ఈ కార్యక్రమంలో 300 మంది రైతులు కంపెనీ సిబ్బంది బుచ్చయ్య, సాయికృష్ణ, ప్రవీణ్, సతీష్లు మరియు డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ రాజరాజేశ్వర ట్రేడర్స్ నగేష్,, డీలర్స్ కొమిరవెల్లి మల్లికార్జున ట్రేడర్స్, నర్మద ఫర్టిలైజర్,సాయి ట్రెడర్స్ పాల్గొన్నారు.

# రూ. 20 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత




లక్షెట్టిపేట, ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న ఎస్ బీఐ బ్యాంకులో మంగళవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయికుమార్ కుటుంబ సభ్యులకు రూ..20 లక్షల ప్రమాద బీమా చెక్కును మంచిర్యాల రీజనల్ మేనేజర్ నితీష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన బంబడి సాయికుమార్ ఎస్ బీ ఐ బ్యాంకు లో ఖాతా కలిగి ఉన్నాడు. దాంతోపాటు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కోసం రూ.. వెయ్యి రూపాయలు చెల్లించాడు. అయితే మూడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అతని మృతి చెందాడు. దీంతో అతని పేరుపై క్లైమ్ చేయబడిన 20 లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఆనన్ హక్, అసిస్టెంట్ మేనేజర్ అశోక్, అనిల్ కుమార్, బ్యాంక్ సిబ్బంది శివకృష్ణ ,సత్యనారాయణ, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అమ్మిన వారి కార్డులు రద్దు

బెల్లంపల్లి, ఎప్రిల్29 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ సన్నబియ్యాన్ని అచలాపూర్ గ్రామంలోని 11 మంది తెల్ల రేషన్ కార్డు దారులు బియ్యాన్ని వినియోగించకుండా అదే గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు ప్రభుత్వ సన్న బియ్యంను రూ 16 రూపాయలకు కిలో చొప్పున (1.91) కిలోలు విక్రయించగా జిల్లా కలెక్టర్ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు మహేష్ నివాసానికి వెళ్లి తనిఖీచేయగా సన్నబియ్యం నిల్వ ఉండడంతో విచారణ జరిపి జిల్లా అధికారులకు పూర్తి నివేదిక పంపడం జరిగిందని తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...**
**నిరంతర సాధనే విద్యార్థుల విజయానికి తొలిమెట్టు...**
**సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు**




కోరుట్ల ,ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల రామక్రిష్ణ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో మొదటి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు విగమ 2025 వేడుకలను స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు నిరంతర సాధన విద్యార్థుల విజయానికి తొలిమెట్టు అన్నారు విద్యార్థులు క్రమశిక్షణగా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని ఈ సమయంలో మనము ఎంచుకున్న లక్ష్యాలే మనల్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తాయన్నారు కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు మీరు ఎంచుకున్న లక్ష్యమే మీకు మీ కన్నా తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి గుర్తింపు తెచ్చేలా నడుచుకోవాలన్నారు నేటి యువతే రేపటి తరానికి ఆదర్శమని కావున మీరు ఎంచుకునే లక్ష్యాలు కాబోయే యువతకు ఆదర్శంగా ఉండాలని కోరారు ప్రతి ఒక్కరూ తమ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతరం కృషి చేయాలన్నారు దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని కావున యువత సన్మార్గంలో నడిచి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు అనంతరం కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఏకరూప దుస్తుల తయారీని పరిశీలించిన డీఈఓ



బెల్లంపల్లి, ఎప్రిల్29 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేస్తున్న టైలరింగ్ ను డిఈఓ యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ అత్యంత నాణ్యతగా చేయాలని సూచించారు.విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను సిద్ధం చేయాలని అన్నారు.

డీఈవో వెంట ఎంఈఓ మల్లేశం,జిల్లా సెక్టోరియల్ అధికారి చౌదరి, డిసిఈబి సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, సీఆర్పీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమే




జన్నారం, ఏప్రిల్ 29(వుదయం విలేకరి) ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని ఇందనపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ అన్నారు. ఇంధనపల్లి రేంజ్ కార్యాలయంలో పనిచేస్తున్న సంజీవరావు ఈ నెలతో పదవి విరమణ చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఇంధనపల్లి రేంజ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంజీవరావు గత 41 సంవత్సరాలుగా అటవీ శాఖలో పని చేస్తూ అందరి మన్నలను పొందారని అన్నారు. సంజీవరావు తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎఫ్ఆర్ఓ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతినెల రెండవ తారీఖునే జీతాలు ఇవ్వాలి...

**కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన లేబర్ యూనియన్ నేతలు...**

మేట్ పల్లి ,ఏప్రిల్ 29 (వుదయం విలేఖరి) ప్రతినెలా రెండవ తారీఖునే జీతాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ కు లేబర్ యూనియన్ నేతలు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రతినెలా రెండవ తారీఖున కార్మికుల జీతాలు చెల్లించాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు ఏఐటియుసి యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల రెండో తారీఖున జీతాలు ఇవ్వాలని సిడిఎమ్ఓ కి ఇవ్వడం జరిగిందని లేనియెడల మూడో తారీకు నుండి సమ్మె చేయడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు.



# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**– బిజెపి డిమాండ్**



బెల్లంపల్లి, ఎప్రిల్29 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు అర్హులకు మాత్రమే మంజూరు చేయాలని ఆర్డిఓ ,మున్సిపల్ కమిషనర్ కి మెమోరండం అందజేశారు. పట్టణంలో 34 వార్డులలో అర్హులైన నిరుపేద కుటుంబాలు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మాజీ కౌన్సిలర్ల పేర్లు, కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నాయని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు ప్రజల పక్షాన ఉండి అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇప్పించాల్సింది పోయి వారే నిరుపేదలుగా మారి మొదటి వరుసలో ఉంటున్నారని విమర్శించారు. అనర్హులు ఎవరు ఉన్న వెంటనే వాళ్ల పేర్లు తొలగించి వార్డుల వారీగా పార్టీలకు సంబంధం లేకుండా సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ సీనియర్ నాయకులు జీదుల రాములు ఏల్పుల రాజయ్య ఎస్సీ మోర్చా కార్యదర్శులు కోడి సురేష్ కల్లెపల్లి నవీన్ ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్ పట్టణ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పులేటి స్రవంతి పట్టణ కార్యదర్శి సల్లం సుమలత కుని రాజుల అరవింద్ బూత్ స్థాయి నాయకులు ఎర్రోజు శ్రీనివాస్ చింతకింది లావణ్య షేక్ గౌస్ బాబా పాల్గొన్నారు.



# పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





జయశంకర్ భూపాలపల్లి , ఎప్రిల్ 29( వుదయం ప్రతినిధి) : సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు మంగళవారం కాళేశ్వరం లోని విఐపి ఘాట్ లో సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు, టెంట్ సిటి ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలు, జాయ్ రైడ్, సత్రం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం ఈఓ కార్యాలయంలో పనులు పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్, పీఆర్, రవాణా, వైద్య తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఐపి ఘాట్ వద్ద టెంట్ సిటీ, ఎగ్జిబిషన్, ఫుడ్ కోర్టు, స్టాళ్లు, కిడ్స్ జోన్ తదితర ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. విఐపి ఘాట్ వెళ్ళు రహదారి నిర్మాణానికి మార్కింగ్ చేయాలన్నారు. జాయ్ రైడ్ చేసేందుకు కౌంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమయం లేదని పనుల్లో వేగం పెంచాలని సూచించారు.సరస్వతి పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పుష్కరాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యేక ఘాట్లు, తాత్కాలిక వసతి కేంద్రాలు, ఆరోగ్య శిబిరాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ పుష్కరాలలో ప్రత్యేకంగా ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు స్టేజి ఏర్పాట్లు, విద్యుద్దీకరణ చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల అధికారులు సంయుక్తంగా పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి విద్యుద్దీకరణ చేయాలని సూచించారు. విధులు నిర్వహించే సిబ్బందికి నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పార్కింగ్, ఆర్టీసీ ప్రదేశాల్లో సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని తెలిపారు. భక్తులు నదిలోకి వెళ్ళడానికి అనువుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, దేవాదాయ శాఖ ఎస్ ఈ కనక దుర్గా ప్రసాద్, డిపిఓ నారాయణ రావు, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధు సూదన్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈలు తిరుపతి రావు, వెంకటేశ్వర్లు, నళిని, ఆబ్కారీ ఈఎస్ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడుపై సొంత పార్టీ నాయకుల దాడి..

**కాంగ్రెస్ నాయకులతో నా భర్తకు ప్రాణహాని ఎమ్మెల్యే మమ్మల్ని కాపాడండి మహాప్రభువు పోలీసులకు ఫిర్యాదు చేసిన అతని భార్య.**



పరకాల , ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): సోమవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నడికూడ మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆ సమావేశానికి హాజరై తన నివాసానికి తిరిగి వస్తుండగా నర్సక్కపల్లి బస్ స్టాప్ సమీపంలో ఉన్న రైస్ మిల్ వద్ద ఒక ఆల్టో కారు, పల్సర్ బైక్ పై నర్సక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నాగూర్ల శ్రీనివాస్, నాగూర్ల నగేష్, నాగూర్ల వెంకటేష్, లోనే వెంకటేష్ లు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ ను అటకాయించి అతనిపై బండలు వేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని, తన భర్తకు వారితో ప్రాణహాని ఉందని, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ భార్య నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీప పరకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుంటాడని ఆయన పనితనం చూసి మండల అధ్యక్షుడిగా నియమించారని అలాంటి వ్యక్తిపై తన పార్టీలోని వ్యక్తుల దాడి చేయడం తీవ్ర విషాదంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో తన భర్తకు ప్రాణహాన్ని ఉందని పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని.నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పై దాడి చేసిన వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని డిమాండ్ చేశారు.

## పాలకుర్తి ప్రజలకు సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో హనుమండ్ల ఝాన్సీ రెడ్డి

**మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్**




రాయపర్తి , ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,పిఏ మహేష్,కిస్టాపూర్ స్టూడియో ఉపేందర్ లా నిరాధారమైన వాఖ్యాలని విలేకర్ల సమావేశంలోరాయపర్తి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ అగ్రరాజ్యం అమెరికాలో ఉన్నత స్థాయిలో ఉన్న ఝాన్సీ రెడ్డి తన అత్త ఉన్నత వర్ధమానం తో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఝాన్సీ రెడ్డి రాకతో గుండెల్లో రైళ్లు పరిగెత్తిన దయాకర్ రావు ఆమె పౌరసత్వాన్ని అడ్డుకోవడంతో తన వారసత్వాన్ని (ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి) ఎన్నికల బరిలో దించి రాజకీయ ఉద్దండుడని గొప్పలు చెప్పుకుంటున్న దయాకర్ రావును మట్టి కరిపించిన విషయాన్ని జీర్ణించుకోలేని దయాకర్ రావు తన చెంచాలతో ఝాన్సీ రెడ్డి కుటుంబం పై నిందారోపణలు చేస్తున్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కుట్రలు కుతంత్రాలతో అధినేతల పంచన చేరే దయాకర్ రావు.... ఇప్పుడు కూడా పాలకుర్తి నియోజకవర్గంలో మళ్లీ అటువంటి కుట్రలకు తన అనుచరులతో తెరతీస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. తాను పుట్టిన చర్లపాలెంలో ప్రజలందరికి తెలియని తిరుపతిరెడ్డిని కన్నతల్లి వలె ఝాన్సీ రెడ్డి గారు ఆదరించి అక్కున చేర్చుకొని అనతి కాలంలోనే తొర్రూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించి పాలకుర్తి ప్రజలందరికీ పరిచయం చేసిన సంగతి మర్చిపోయి మాట్లాడడం సరికాదన్నారు.రాజకీయ ప్రాబల్యం లేని కొంతమంది రాజకీయ నిరుద్యోగులను వెంటబెట్టుకొని కన్నతల్లి వంటి ఝాన్సీ రెడ్డి పై తిరుగుబాటు జెండా ఎగరవేస్తానంటే నీ పతనం నువ్వే మొదలు పెట్టుకుంటూ ఉన్నావన్న సంగతి మర్చిపోకు, దయాకర్ రావు ఓటమితో పూట గడవడం లేదని,తిరుపతి రెడ్డి ద్వారా జాన్సన్న పి ఏ గా చేరిన మహేష్ ఈ రోజు కొలువులో నుండి పోగానే రాజకీయ కొమ్ము రాజేయడం కోసం కుట్రలు పన్నుతున్నావు ? ప్రజాసేవయే పరమావధిగా అహర్నిశలు పాలకుర్తి ప్రజల బాగోగుల కోసం నిద్రాహారాలు మానుకుని పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేస్తున్న దయాకర్ రావు చెంచాలకు సరైన సమయంలో సరైన సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మచ్చ నిలయ్య, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమారస్వామి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అఫ్రోజ్,మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎండీ మహమూద్ రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,మండల నాయకులు బీగల సాయిలు,కాందికట్ల యాకయ్య,బన్నా నాయక్,నరసింహుల రా%శీ%మూర్తి,దేవావత్ రామ నాయక్,ఉబ్బని నవీన్,ఎల్లయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మాపూర్ గ్రామంలో గ్రామ సభ



జయశంకర్ భూపాలపల్లి ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో రైతులతో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ గ్రామ సభ నిర్వహించారు మంగళవారం బొమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులతో గ్రామసభ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ భూమి కోల్పోతున్న రైతుల వివరాలను వారి యొక్క పట్టా నెంబర్లు గ్రామసభలో చదివి వినిపించారు రైతుల యొక్క వివరాలు తప్పుగా నమోదైన విస్తీర్ణంలో తప్పుగా నమోదైన మహాదేవపూర్ తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రైతులకు తెలిపారు భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని గ్రామసభలో రైతులకు వివరించారు అదే క్రమంలో గ్రామ సభలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించి గ్రామ ప్రజల నుండి అభ్యంతరాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇ ఈ పి. భరత్ అసిస్టెంట్,సీనియర్ అసిస్టెంట్ సౌభాగ్యవతి,గ్రామ కార్యదర్శి ప్రసాద్ ఇరిగేషన్ అధికారులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి ఆలయంలో దివ్యాంగులు కు ఉచితంగా వీల్ చైర్ పంపిణీ



వరంగల్ ఈస్ట్ , ఎప్రిల్ 29( వుదయం ప్రతినిధి) : బొగ్గరపు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో ఉర్సు అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పుణ్య దంపతులు మద్ది సందీప్ కుమార్, వీరి కుమార్తె సాన్వి దాతల సహాయంతో తిరుపతి అనే నిరుపేద ఫ్లోర్ వాకర్ దివ్యాంగునికి ఉచితంగా వీల్ చైర్ ఇవ్వడం జరిగింది. అనంతరం దివ్యాంగులు ఆ దాతలకు ఆ భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు కలిగించాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఇలా భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని రామకృష్ణ , సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర నాయకులు ఎండి అజీమ్ , ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు బండి చక్రపాణి , జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు , దివ్యాంగులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శ ఝాన్సీ రెడ్డి



రాయపర్తి , ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి ):మండలం సూర్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యా నాయక్ , పన్యా నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోక్య నాయక్ ,అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబాలను ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఓదార్చి మనోధైర్యం కల్పించారు.ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి , మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి , నంగునూరి అశోక్, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి,,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టివిఎం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




మధిర ఏప్రిల్, 29 (వుదయం ప్రతినిధి) కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన యాత్రికులపై ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంలో 27 మంది భారతీయ పర్యాటకులు మరణించటం చాలా బాధాకరమని ఇటువంటి ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచశాంతి వర్ధిల్లాలి, భారత్ మాతాకీ జై, పాకిస్తాన్ డౌన్ డౌన్, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ మధిర పురవీధుల్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర టీవీఎం వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు లింగంపల్లి వెంకాయమ్మ, వాకర్స్ క్లబ్ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థిరంగా కొనసాగుతున్న మిర్చి ధర

వైరా, ఏప్రిల్, 29 (వుదయం ప్రతినిధి) ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సోమవారం మిర్చి, పత్తి ధరలు ఈ విధంగా ఉన్నాయి. క్వింటా మిర్చి ధర రూ. 13, 500, క్వింటా పత్తి ధర రూ. 7, 500 జెండా పాట పలికినట్లు మార్కెట్ కమిటీ సభ్యులు తెలిపారు. గత శుక్రవారంతో పోల్చితే ఈరోజు మిర్చి ధర స్థిరంగా కొనసాగుతుండగా. అటు పత్తి ధర మాత్రం రూ. 150 తగ్గినట్లు వ్యాపారులు చెప్పారు. మార్కెట్లో ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు**



ఖానాపురం ,ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి) : ఆరుగాలం కష్టపడి చెమటోరిచ్చి రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడమే లక్ష్యమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మండల రైతులకు తెలిపారు. మండలంలోని రంగాపురం గ్రామంలలోని శ్రీ హనుమాన్ రైతు పరపతి మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్ర%శీ%ను సంఘం అధ్యక్షుడు తక్కెలపల్లి బాబురావు తోపాటు సంఘం సభ్యులు నాయకులు రైతుల సమక్షంలో కొనుగోలు కేంద్ర%శీ%ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు కల్లాల వద్దనే వరి ధాన్యమును ఆరబోసుకొని వరి ధాన్యంలో చెత్తా చెదారం తాలు పొల్లు లేకుండా శుభ్రం చేసుకోని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వచ్చిన వెంటనే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అట్టి రైతు వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధర బోనస్తో కలిపి కొనుగోలు ఇన్చార్ కొనుగోలు చేస్తారని రైతులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి టి శ్రీనివాస్, సంఘ%శీ% బాధ్యులు కార్యదర్శి మాచర్ల నరేష్, ఉపాధ్యక్షులు బందరపు శ్రీనివాస్, కోశాధికారి పొద్దుటూరు వాసుదేవ్, సహకార్యదర్శిలు మాచర్ల శ్రీను, చిట్టబోయిన ప్రవీణ్, సంఘ%శీ% సభ్యులు పెద్దలు మాచర్ల కొమ్మలు, మిరాల సోమయ్య, పిండి కుమార్, పులి పెద్ద వీరయ్య, శరభయ్య, దేగల సదయ్య, తాళ్ల కొమ్మలు, కునమల కట్టస్వామి, కోమండ్ల నారాయణరావు, యాకూబ్ అలీ, కందిక యాకయ్య, వేములపల్లి రవి రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకేరు ఇసుక మాయం

**ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత.. పట్టించుకోని అధికారులు..**



మహబూబాబాద్ జిల్లా ,డోర్నకల్/, ఎప్రిల్ 29( వుదయం ప్రతినిధి) : డోర్నకల్ సీరోల్ మండలంలోని చిలుకోయలపాడు, ములకలపల్లి, ఆకేరు ఏరులో ఇసుకను అక్రమార్కులు మాయం చేస్తున్నారు.. ప్రభుత్వ ఖజానాన్ని అక్రమార్కులు దండుకుంటుంటే అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు స్థానికులు విమర్శిస్తున్నారు.. రాత్రి సమయంలో వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లుతో ఖమ్మం జిల్లాకు , మహబూబాబాద్ జిల్లాకు తరలించి అక్రమ సంపాదన చేసుకుంటున్నారు...ఒకపక్క రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తుంటే.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక లేకుండా అక్రమార్కులు తోడిస్తున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకోవాలని.. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలని కోరుతున్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చుతున్న కెసిఆర్ ఫౌండేషన్





ఖానాపూర్,ఏప్రిల్ 29(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం, ప్రజా సేవయే లక్ష్యంగా పిసిఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ వ్యవస్థాపక నాయకుడు ముడుగు ప్రవీణ్ అన్నారు.ఇప్పటికే ఆ సంస్థ ఆధ్వర్యంలో 9 వారాలుగా ప్రతి మంగళవారం రోజున మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.అలాగే ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఉదయం బస్టాండు ప్రాంతంలో గల మెడిప్లస్ ఫార్మసీ ముందర చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రవీణ్ మాట్లాడుతు ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు.ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మాజీ ఎంపీటీసీ విక్రం, తిరుపతి, సత్యం, ప్రశాంత్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మున్వర్ అలీఖాన్, బీ జే పీ మాజీ మండల అధ్యక్షులు గోలి చ%శీ%దు, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, పూసల సంఘ%శీ% జిల్లా నాయకులు ముద్రకోల రవి, మాజీ వార్డు సభ్యుడు బినవేని గంగన్న యాదవ్,బీ జెపి నాయకులు బోడ తిరుపతి, కృష్ణారావు పాల్గొన్నారు.

# మే 3న ఉచిత సంతాన సాఫల్య శిబిరం



నారాయణపేట టౌన్ ,ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) ఇందిరా ఐ. వి. ఎఫ్. హాస్పిటల్ లిమిటెడ్ హైదరాబాద్, నారాయణపేట గీత మల్టిస్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మే 3వ తేది శనివారం ఉదయం 10గంటలనుండి పిల్లలు లేని దంపతులకొరకు ఉచిత సంతాన సాఫల్య శిభిరం గీత మల్టి స్పెషాలిటి హాస్పిటల్ లో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు గీతవిశ్వనాధ్ తెలిపారు. తమ హాస్పిటల్ లో ఈశిభిరానికి సంబందించిన కరపత్రం మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు ఇందిరా ఐ. వి. ఎఫ్ హాస్పిటల్ వైద్యనిపుణులచే సంతానం లేని దంపతులకు సంతానం కొరకు ప్రత్యేక చికిత్సలు అందిస్తారని ఈశిబిరం లో పాల్గొనే దంపతులు ఆధార్ కార్డ్ తమ వెంట తెచ్చుకోవాలని కోరారు. ఈకార్యా క్రమంలో డాక్టర్స్ ఫహినా తబసుమ్, సుశీల, థౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచకార్మికులారా ఏకంకండి




మరికల్ మండల ,ఏప్రిల్ 29,(వుదయం ప్రతినిధి)కేంద్ర పరిధిలోని జిన్నారం గ్రామంలో 139 వ మే డ విజయోత్సవ సందర్భంగా వాల్ పోస్టర్లు విడుదల చేశారు సిఐటియు ఉపాధ్యక్షుడు వెంకటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేడే సందర్భంగా ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సరియైన వేతనం చెల్లించాలని కష్టానికి తగ్గ ఫలితం దక్కడం లేదని మరియు 1945లో ప్రారంభమైన ఫెడరేషన్ రైతు వ్యతిరేక చట్టాలను బిల్లులను ప్రభుత్వం వెంటనే నివారించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సరియైన ఉపాధులు కల్పించడం లేదని కార్మిక చట్టాలని అణిచివేస్తూ కార్మికులకు పని దినాలు కల్పించడం లేదని ఆయన అన్నారు మే డే సందర్భంగా పల్లెల్లో మండలాల్లో పట్టణంలో గల్లి గల్లి కార్మికుల మే డే సందర్భంగా పండుగ సందడి నెలకొల్పాలని ఆయన అన్నారు దోపిడి దారులని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాసన్న అక్కమ్మ వెంకటమ్మ పాపమ్మ బీ లక్ష్మి విజయ్ తిరుపతయ్య భీమమ్మ తో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్**



నాగర్ కర్నూల్ , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు పెట్టడం వల్ల అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు రాకుండా పోతున్నాయని ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు కావాలి అంటే తొమ్మిది రకాల నిబంధనలు పెట్టిందని అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డు ఉన్న 66 గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇల్లు కట్టిన రెండు ఎకరాల కంటే ఎక్కువగా మాగాన్ని పొలం ఉన్న గతంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులుగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వమని చెప్పడం దుర్మార్గమని అన్నారు గతంలో ఇందిరమ్మ ఇంటి బిల్లులను కాంగ్రెస్ వాళ్లే ఎక్కువ వరకు ప్రజలను మోసం చేసి తీసుకున్నారని అన్నారు గతంలో ముఖ్యమంత్రి మేము 5 లక్షల రూపాయలు ఇస్తాం ఏ లబ్ధిదారుడైన ఎలా అయినా కట్టుకోవచ్చు అని చెప్పి ఇప్పుడు అనేక ఆంక్షలు పెట్టడం సూచనీయమని అన్నారు ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొత్ర నవీన్ కృష్ణయ్య శంకర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు


# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను, ఓపీఎంఎస్ యాప్ లో ఆన్లైన్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిచే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలతో పాటు 500 రూపాయలు బోనస్ మొత్తం కలిపి 2,820 రూపాయలు ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మండల వ్యవసాయాధికారి రాజ్ శేఖర్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కిరణ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# భాగవత సారం భక్తిని పెంపొందిస్తుంది



నారాయణపేట టౌన్, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): భాగవత సారం భక్తిని పెంపొందిస్తుందని విద్వాన్ నెక్కిరి ప్రహ్లాద ఆచార్యులు పేర్కొన్నారు. నారాయణపేట మండలంలోని నరసాన్ పల్లి శ్రీ భూ వెంకటేశ్వర స్వామి స్వర్ణోత్సవ వేడుకల్లో రెండవ రోజు మంగళవారం భాగవత సప్త ప్రవచనాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భాగవత నామస్మరణతో ప్రతి ఒక్కరి కష్టాలు దూరం అవుతాయని అన్నారు. భక్తులు సన్మానంలో నడవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవచింతన పెరగాలన్నారు. తీర్థ మఠాధితులు రఘు ప్రేమ తీర్థులు శిష్యులైన ఈడిగి అనంత చార్యులు ఈ ప్రాంత భక్తుల కోసం 50 ఏళ్ల క్రితం మాజీ సర్పంచ్ రావు నేతృత్వంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దారన్నారు. జయతీర్థ చారి అనిల్ దేశాయి వాయు స్తుతి పునఃచ్రణ హెూమానుశాస్త్రబద్ధంగా నిర్వహించారు. రాయచూర్ కి చెందిన రవి ప్రముఖులు సంగీత విభావులు ఉడిపి చెందిన విద్వాన్ వంశీకృష్ణ చారి లక్ష్మి శోభ శోభన ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో గోవింద తీర్థ స్వాములు, నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకుడు శాంతనంద పురోహి ,శ్రీ భూ శ్రీనివాస సేవా సమితి సభ్యులు సీతారామారావు ,జనార్దన్ రావు, జై తీర్థ చారి ,శ్రీపాద, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**



గద్వాల , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానున్న ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకుని, కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన పలు రికార్డులను, ఓపీఎంఎస్ యాప్ లో ఆన్లైన్ ఎంట్రీ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సేకరించిచే ధాన్యానికి వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి, స్వయంగా డిజిటల్ తేమ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని పరీక్షించి,కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయలతో పాటు 500 రూపాయలు బోనస్ మొత్తం కలిపి 2,820 రూపాయలు ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, మండల వ్యవసాయాధికారి రాజ్ శేఖర్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కిరణ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మధిర ఇండోర్ స్టేడియంలో కబడ్డీ మరియు బ్యాట్మెంటన్ లో సమ్మర్ క్యాంప్



మధిర , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : మధిర పట్టణ పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు, క్రీడాకారులకు మధిర మండలంలో గల ఇండోర్ స్టేడియంలో సింథటిక్ మ్యాట్ పై కబడ్డీ, బ్యాట్మెంటన్ లో ప్రతి క్రీడలో నైపుణ్యం కలిగిన కోచ్ లను ఏర్పాటు చేసి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సునీల్ రెడ్డి ఆదేశాలతో మే 1 నుండి జూన్ 6 వరకు వేసవి శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి శిబిరాలు పిల్లలకు శారీరక ఫిట్నెస్, సృజనాత్మకతను పెంచుకోవడానికి సహాయపడతాయి పిల్లలు ఆనందంగా గడుపుతారు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా సమయాన్ని గడుపుతారు అని మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలియజేశారు.

ఈ అద్భుతమైన అవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతి క్రీడాకారుడు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలనీ వెంటనే మీ పేరు, మీ పిల్లల పేర్లు నమోదు చేసుకోవాలి మధిర ఇండోర్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కమ్ ఇన్చార్జి చిన్ని కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్, బ్యాట్మెంటన్ కోచ్ సునీల్ తెలియజేశారు.

## అఖిల భారత ఆదివాసి వికాస్ పరిషత్ (ఎబిఎవిపి) జిల్లా అధ్యక్షులుగా వెంక భూమయ్య

నిర్మల్ , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): అఖిలభారత ఆదివాసి వికాస్ పరిషత్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెంక గారి భూమయ్య ను నియమించినట్లు అఖిలభారత ఆదివాసి హక్కుల పరిషత్ జాతీయ అధ్యక్షులు చెందాల లింగయ్య ప్రకటన విడుదల చేశారని జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల తనపై ఎంతో బాధ్యత పెట్టారని తాను చేసిన పోరాటాలకు గుర్తుగా అఖిలభారత ఆదివాసి వికాస్ నన్ను గుర్తించిందన్నారు. ఇకముందు ఆదివాసి సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తామని, జాతీయ స్థాయిలో కూడా జిల్లా సమస్యలపై చర్చకు తీసుకొస్తామని వెంకగారి భూమయ్య అన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల అంజయ్య**



వెల్దండ , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఒకసారి అవకాశం ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల అంజయ్య అధిష్టాన వర్గాన్ని కోరారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా, పనిచేసి పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ వీడకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేసి చెదురుపల్లి గ్రామ సర్పంచ్ గా పోటీలో ఉన్నానని గత సంవత్సరంలో జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశామని అన్నారు రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు మే నెలలో మండల జిల్లా నూతన కార్యవర్గాలను ఎన్నుకోవాలని ఆదేశించడంతో ఈసారి దళిత వర్గానికి చెందిన తనకు మండల పార్టీ అధ్యక్షునిగా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నుండి అందిస్తున్న సంక్షేమ పథకాలను స్థాయిలో ప్రజలకు తెలియపరిచేందుకు కార్యకర్తలతో మమేకమై పని చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మీసాల అంజయ్య పార్టీ అధిష్టానాన్ని కోరారు

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారే




దమ్మపేట, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పూసి కుంట గ్రామంలో మూడు హైలైవులు బ్రిడ్జిలను ప్రారంభించాల్సి ఉండగా 15 కోట్ల రూపాయలతో 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం శంకుస్థాపన తనకు తెలియకుండా ఎలా కార్యక్రమానికి నిర్వహిస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే అంటే పిచ్చోడు అనుకున్నారా లేదా నేను చచ్చిపోయాను అనుకున్నారా అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి తుమ్మల ఎమ్మెల్యేను శంకుస్థాపన చేయవలసిందిగా కోరడంతో సారీ సార్ మీరంటే మాకు అభిమానం ఉంది అన్నారు మంత్రి తుమ్మల తన కారులో తీసుకొని వెళ్లి సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది

# శివ కుటుంబానికి ఆర్థిక సాయం



మరికల్ మండల , ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి) : కేంద్రంలోని మంగళవారం శివ కుటుంబానికి మెకానిక్ మరియు ఎలక్ట్రిషన్ సంఘం వాళ్ళ గత వారంలో శివ ప్రమాదంలో మరణించడంతో వాళ్ల సంఘం తరఫున 30 వేల రూపాయలు ఆర్థిక సాయం శివ చెల్లెలకు అందజేశారు ఈ కార్యక్రమంలో నా అధ్యక్షులు జి రాజేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మేకం శ్రీనివాసులుఉపాధ్యక్షులు రవి గౌడ్ గౌనిచంద్రారెడ్డి ట%శీ%కర శ్రీనివాసులు మల్లేష్ కేశవులు లక్ష్మారెడ్డి నవీన్ వెంకటేష్ తో పాటు అధిక పాల్గొన్నారు







# జన్మనిచ్చిన తల్లిదండ్రులే మనకు దైవ స్వరూపులు...

**: బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు.**




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29,(వుదయం ప్రతినిధి),జన్మనిచ్చి మన జీవితాలను ఉద్ధరించిన మన తల్లిదండ్రులే మనకు దైవస్వరూపులని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. మంగళవారం వారి తల్లిదండ్రుల వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి తల్లిదండ్రుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృ భూమి, జన్మనిచ్చిన తల్లి దైవం కంటే మిన్న అని మనం ఎంత గొప్ప స్థాయిలో ఉన్న దానికి కారణం మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులే అని గుర్తుంచుకోవాలని మాతృదేవోభ, పితృదేవోభవ, అనే విషయాన్ని గుర్తుంచుకుని భౌతికంగా మన కళ్ళ ముందు ఉన్న తల్లిదండ్రులను గౌరవించడం, సన్మానించడం, పూజించటం మన వ్యక్తిత్వానికి నిదర్శనం అని తెలిపారు. తన కుటుంబం గురించి తెలియజేస్తూ తన తండ్రి పేరు రత్తయ్య అని గ్రామంలో మూడు సార్లు వార్డు సభ్యులుగా ఒకసారి గ్రామ ఉప సర్పంచ్ గా పనిచేసారని, ప్రజా సేవలో నిస్వార్థంగా పనిచేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారని ఆ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి దేశ ప్రజలందరూ తన వసుదైక కుటుంబంగా భావించి తన జీవితాన్ని ప్రజా సేవకే సంపూర్ణంగా అంకితం చేసిన తన ప్రియతమ నాయకుడు నరేంద్ర మోడీ ఆశయ సాధన కోసం రాజకీయాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. తన తల్లి పేరు రత్నమ్మ అని తన చుట్టు పక్కల వారు కుటుంబ, పిల్లల ఆహార అవసరాల కోసం ఏది అడిగినా కాదనకుండా ఇచ్చే మంచి నైజం తన తల్లి దని ఆమె నేర్పిన పరోపకార బుద్దే కారుణ్య వెల్ఫేర్ సొసైటీ స్థాపించడానికి కారణం అయిందని, అనేక మందికి ప్రయోజనకరంగా ఉండటం సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. జీవితకాలం పిల్లల కోసం వారి సుఖ సంతోషాలని త్యాగం చేసి కష్టపడి పెంచి వారిని ప్రయోజకులను చేస్తే పిల్లలు కొంతమంది వారిని నిర్లక్ష్యం చేయడం మనసుని కలచి వేస్తుందని అలాంటి వారికి కొంతమందికైనా అండగా ఉండాలని, ఆశ్రమం కల్పించాలని త్వరలో కారుణ్య వృద్ధాశ్రమాన్ని కారుణ్య వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నానని తెలిపారు. అనంతరం నిజాంపేట్ బస్సు స్టాప్ రోజూ నిర్వహిస్తున్న చలివేంద్రంలో సుమారు 600 మందికి పైగా ప్రజలకు ఉచిత మజ్జిగ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు కిరణ్, కమలాకర్, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్దే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలి

**చెంగిచెర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కే. కవిత పిలుపు**

**డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాల ప్రదానం**

**అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన**




హైదరాబాద్ (చెంగిచెర్ల) ఏప్రిల్ 29 : ఆర్టీసీ సంస్థ అభివృద్ధే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత పిలుపునిచ్చారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రగతి చక్ర అవార్డుల పురస్కారాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, ఇందనం ఆదాచేసిన డ్రైవర్లు, బస్సులను సక్రమంగా మెయింటెనెన్స్ చేసిన మెకానిక్ లను శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసినప్పుడే ఆదాయం పెంచుకోగలుగుతామన్నారు. డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలను నివారించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రయాణికులను ఆదరించి వారి మన్నలను పొందడం ద్వారా ఆదాయాన్ని మరింత పెంచుకోవచ్చని సూచించారు. సమయపాలనకు పాటించి ప్రయాణికుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) శేషి రెడ్డి, ఈడబ్ల్యుబి సభ్యులు పద్మావతి, వెంకటేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

## జీహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ బాధ్యతల స్వీకరణ



హైదరాబాద్,ఏప్రిల్29(వుదయం ప్రతినిధి): జీహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ మంగళవారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా నియమితులయ్యారు. బదిలీ పై వెళుతున్న కమిషనర్ కె. ఇలంబర్తి నుండి ఆర్ వి కర్ణన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సేవలందించిన ఆర్.వి. కర్ణన్, హైజీన్ ప్రమాణాలను ఉల్లంఘించిన రెస్టారెంట్లు, పబ్‌లు, ఐస్‌క్రీమ్ పార్లర్ల వంటి ఆహార సంస్థలపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహించి, ప్రజలలో ఆహార భద్రతపై అవగాహన పెంచారు. జీహెచ్ఎంసి కమిషనర్ గా కొనసాగిన కె. ఇలంబర్తి, జీహెచ్ఎంసి కమిషనర్‌గా తన పదవీకాలంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌర సేవల మెరుగుదల కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో ఏం ఏ యు డి కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా, నూతన కమిషనర్ కు బదిలీ పై వెళుతున్న ఇలంబర్తి కి జీహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సాయినగర్ లో నీటి సమస్య పరిష్కరించాలని వినతి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ సాయినగర్ దేవేందర్ నగర్ కాలనీలో సరిపడా మంచి నీటి సరఫరా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బిజెపి బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ప్రసాద్ రాజు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం 1500ల జనాభాకి సరఫరా చేయగల పైపులైన్ గ్రామ పంచాయతీ ద్వారా వేశారని ఇప్పుడు కాలనీ జనాభా 5000 వరకు నివసిస్తున్నారని కొత్త పైప్ లైన్ పునరుద్ధరించాలని కోరారు. వాటర్ వర్క్స్ శాఖకి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం వల్ల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ప్రజల తరఫున బిజెపి పోరాటాలు జరుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ సుమన్ రావు, నారాయణ మూర్తి, చెన్న రెడ్డి, సురేష్, గజ్జెల్ల సంతోష్, రాజు చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన

పటాన్‌చెరు, ఏ ప్రిల్29వుదయం ప్రతినిధి): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్ చెరు పట్టణంలో 12 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు లోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 12 కోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

# రిటైర్డు ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

**టాప్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్ల రాష్ట్ర స్థాయి మహా ధర్నా**

( మొదటి పేజీ తర్వాత )









పూర్వ ఎంఎల్సీ ఎ. నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయలేని విధంగా కేంద్రం ఆదేశాలిస్తోందనీ, సిపియస్ ని రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు అనకుండా చేస్తొందని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా భావావేశాలు రెచ్చగొట్టే పనులు మానుకోవాలన్నారు. సిఐటియు నాయకులు వివిఎస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగుల, పెన్షనర్ల, కార్మికుల సంక్షేమం కోసం పని చేయడం లేదని, కేవలం కార్పొరేట్లు, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తుందని ఈ విధానం మార్చుకోకపోతే గత ప్రభుత్వాన్ని దించేసినట్లే ఈ ప్రభుత్వాన్ని దించేసే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరారు. తాప్రా సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన బెనిఫిట్లు చెల్లించకపోవడం సమంజసం కాదన్నారు. పూర్వ ఎన్జిఓ నాయకులు యు. అంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ సంఘాలను చీల్చి నాయకులను తమ ఆధీనంలో పెట్టుకుని ఉద్యమాలు రాకుండా లోపాయకారి విధానాలు అవలంబించడం సరికాదని, సంఘాలన్నీ కలిసి ఉద్యమించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ మార్చి 2024 తదుపరి రిటైరైన వారికి సంవత్సర కాలం గడుస్తున్నా పెన్షనర్ బెనిఫిట్లు చెల్లించలేదన్నారు. చెల్లించాల్సిన బకాయిలే కాకుండా ప్రభుత్వం దగ్గర ఉద్యోగులు తమ సర్వీసు కాలమంతా పొదుపు చేసి దాచుకున్న పిఎఫ్, ఎల్ఐ డబ్బులు కూడా చెల్లించకపోవడంతో పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. వెంటనే వారికి చెల్లించాల్సిన బెనిఫిట్లన్నీ చెల్లించాలని డిమాండ్ చేశారు. తాప్రా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ పెన్షనర్లకు రావలసిన 5డిఆర్లు మంజూరు చేయాలనీ, వేతన సవరణ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని అమలు చేసే ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. తాప్రా ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ తెలంగాణ మొదటి వేతన సవరణ కమీషన్ సూచనలు మేరకు 20 సంవత్సరాల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించే ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలనీ, రూ 398 ల వేతనం పై పని చేసిన స్పెషల్ టీచర్ సర్వీసుకు ఆం. ప్ర. ప్రభుత్వం మాదిరిగా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇస్తూ పెన్షనరీ బెనిఫిట్స్ కు అనుమతించాలని కోరారు. తాప్రా ఉపాధ్యక్షురాలు డా ఎల్ అరుణ మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొనే ప్రధాన సమస్య ఆరోగ్య సమస్య అంటూ ప్రభుత్వ హెల్త్ స్కీంకు సంబంధించిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పని చేయడం లేదని ఈహెచ్ఎస్ స్కీంను అన్ని ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యానికి అయ్యే ఖర్చుల రేట్లు ప్రస్తుత రేట్లకు అనుగుణంగా సవరించాలన్నారు. సీనియర్ నాయకురాలు కమల కుమారి మాట్లాడుతూ మెడికల్ రీఎంబర్స్ మెంట్ ప్రతిపాదనలు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లింపులు జరగడం లేదని మూడు నెలల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతారాం మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ధర్నాలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్ నాయర్, ఎం నరహరి, కె నాగేశ్వర్ రావు, స్వరాజ్ కుమార్, బ్రహ్మయ్య, లక్ష్మి నారాయణ, జనార్ధన్, నర్సింగరావు, రామారావు, రమేశ్, రాధాకృష్ణ వి. కృష్ణ మోహన్, రామదాస్, జగదీశ్వర్, బాలరాజు, శ్యాంసుందర్, జి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్విని చేసుకోవాలి



పెద్ద వంగర, ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఎస్బిఐ పిఎంజెజెబివై, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను సద్విని చేసుకోవాలని పెద్దవంగర ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ తోట ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన శ్రీ రామ్ సోమన్న (24 ) ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మృతి చెందాడు. మృతి చెందిన సోమన్న ఎస్బిఐ మినీ బ్యాంకులో పీఎం ఎస్బిఐలో రూ. 20 ప్రమాద బీమా చేశారు. బ్యాంకు నుంచి మంజూరైన ప్రమాద బీమా రూ. 2 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ తోట ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంకు ప్రతి ఖాతాదారుడు భీమా చేయించుకోవాలన్నారు. ఎస్బిఐ బ్యాంక్ అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్విని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది యుగేందర్ వీరన్న గోపి మహేందర్ వెంకటేష్ సతీష్ మినీ బ్యాంక్ ఆపరేటర్ అనుమాండ్ల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఐదు కోట్ల పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 29 (వుదయం ప్రతినిధి)అలంపూర్ పట్టణంలో 3వ వార్డులలో టి యు ఎఫ్ ఐ డి సి. నిధుల నుండి ఐదు కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే విజయుడు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ స్దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపనులను నాణ్యతతో నిర్మించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, అలంపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మనోరమ వెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, అలంపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, నాలుగోవ వార్డు నుండి షరఫ్ సైజ్ ఖాన్ సర్దార్, మూడవ వార్డు నుండి ఇంతియాజ్, పెద్ద ముక్తార్, నాగరాజు యాదవ్, కౌన్సిలర్లు నాయకులు షబ్బీర్ రుక్కు నాగభూషణ్, రఘు రెడ్డి, సుధాకర్, మద్దిలేటి, మురళి గౌడ్, సుదర్శన్, లోకేష్ గౌడ్, మహేష్, రాజేష్, మద్దిలేటి, శ్రీను, విజయ్, జగ్జీవన్ రజిని, బాబు, మహబూబ్, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే "భూ భారతి చట్టం".. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లో భూ సమస్యలకు పరిష్కారం లేదు.**

**భూ భారతిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది**

**ధరణి వలన రైతులకు అనేక ఇబ్బందులు**

**ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూభారతి చట్టం**






తుంగతుర్తి/శాలిగౌరారం,ఏప్రిల్29 (వుదయం ప్రతినిధి): భూ సమస్యల పరిష్కారానికె " భూభారతి చట్టాన్ని"రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందుకుగాను అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు శాలిగౌరారం తహసిల్దార్ యాదగిరి అధ్యక్షతన నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా నల్గొండ జిల్లా,శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని ఎంపి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు "మందుల సామెల్" మాట్లాడుతూ... మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. ధరణి వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందన్నారు. ధరణిలో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన చట్టం భూభారతిని తీసుకువచ్చిందన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా వంటివి అమలు చేయడం జరుగుతున్నదని, అలాగే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, దాంతోపాటు ఇటీవల సన్న బియ్యం వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. శాసనమండలి సభ్యులు "శంకర్ నాయక్" మాట్లాడుతూ... ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూ భారతి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని, తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని, 80 శాతం భూ సమస్యలు తహసిల్దార్ తో,తక్కినవి ఆర్డీవో ,జిల్లా కలెక్టర్ ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ "ఇలా త్రిపాఠి" మాట్లాడుతూ ... ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు. రికార్డుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందని తెలిపారు. భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవచ్చని పేర్కొన్నారు . జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని, చట్టం ఇదివరకే అమలులో ఉందని చెప్పారు. రైతులు భూములను ఎవరు అన్యాక్రాంతం చేసుకోవడానికి భూ భారతిలో అవకాశమే లేదని, సరైన ఆధారాలు రికార్డులు కలిగి ఉండి మోక మీద ఉంటే చాలు అన్నారు .

నల్గొండ ఆర్డీవో ''వై అశోక్ రెడ్డి'' మాట్లాడుతూ....భూభారతి చట్టం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి , వైస్ చైర్మన్ నరిగే నరసింహ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, ఏటీఎం రాములు, ఎంఈఓ సైదులు, గోపీనాథ్, భూపతి అంజయ్య, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఏమాయే ..?

**- బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్**

**- బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు**



నారాయణపేట టౌన్, ఏప్రిల్ 29(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఏమాయేనని వెంటనే అమలు చేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ప్రకటించాలని నారాయణపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగుడా కుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం బీసీ లను ఉపయోగించుకొని అధికారం లోకి వచ్చి ఏడాదిన్నర పూర్తైన కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయక పోవడం సిగ్గు చేటని అన్నారు. 57 శాతం ఉన్న బీసీ లను కాంగ్రె స్ పార్టీ చెప్పిన 42 శాతం రిజర్వేషన్ల ప్రకటించి అన్నింటిలో బీసీలకు న్యాయం జరిగేటట్లు చూస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని ఎద్దేవా చేశారు. స్వాతంత్రం సాధించి ఇన్ని సంవత్సరాలు కావస్తు న్న రాజ్యాధికారం లో బీసీ లకు సముచిత స్థానం లేకపో వడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారమే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ బీసీ లను మోసం చేసిందని విమర్శిం చారు. గత బి ఆర్ ఎస్ ప్రభు త్వం బీసీలకు ఉన్న రిజర్వేషన్లలో అప్పుడు కోత విధించి అధికారం కోల్పోయిందని ఇప్పుడు కాంగ్రెస్ అదే పల్లవి అందుకుంటున్నదని అన్నారు. మళ్ళీ అధికారం కోసం బీసీ రాగం ఎత్తుకుంటుందని అన్నారు. అంతేకాకుండా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి వదిలేసిందన్నారు.

# పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలి

**న్యూఢిల్లీ :** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం క్లియర్ కట్‌గా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్దతో కట్టుబడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్



పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.

**వివాదాస్పద వ్యాఖ్యలు**

పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. అనివార్యమైతే.. పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఉగ్రవాదాన్ని వీడేవరకూ ఆ దేశంపై కఠినంగా వ్యవహరించాలి

**ఢిల్లీ:** పహల్గాం దాడితో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ప్రధాని మోదీతో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పహల్గాంలో పరిస్థితులతో పాటు భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. ఇక.. మోదీతో భేటీలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ కూడా పాల్గొన్నారు. మరోవైపు.. రక్షణ వ్యవహారాలపై పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కూడా సోమవారం భేటీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి ఘటనతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని వీడేవరకూ ఆ దేశంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిన భారత్.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికే పాక్ జాతీయులను వారి దేశానికి పంపించింది. మరోవైపు.. నియంత్రణ రేఖ వెంట ఉగ్రవాదులను భారత్‌లోకి పంపించే పాక్.. కొన్నేళ్లుగా రూటు మార్చిందని నిఘా వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి. ఆన్‌లైన్ వేదికగా కశ్మీరీ యువతను ఆకర్షించి, తమ భావజాలం వైపు మొగ్గు చూపిన వారికి సరైన పత్రాలతో వీసాలిచ్చి పాక్‌లోకి తీసుకెళ్తోందని పేర్కొన్నాయి. తీవ్రవాద భావజాలం ఉన్న వ్యక్తులను ఎంపిక చేసుకోవడంతో పాటు ఆయుధాలు వాడగల, దాడులు నిర్వహించగల సామర్థ్యం ఉన్నవారిని తమవైపు ఆకర్షిస్తోందని చెప్పాయి.

కొన్నేళ్లలో ఇలా 300 మందికి పైగా కశ్మీర్ యువత అధికారిక ప్రయాణ పత్రాలతో పాక్‌కు ప్రయాణించారని పలు కథనాలు వెల్లడించాయి. వీరిలో పలువురు నిషేధిత ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణ పొందుతున్నారు. తర్వాత ఉగ్రసంస్థల్లో చేరి,



సరిహద్దు ద్వారా అక్రమంగా చొరబాట్లకు పాల్పడతారు. అనంతరం జమ్మూకశ్మీర్‌లోని పౌరులు, భద్రతా దళాలపై ఉగ్రదాడులు చేస్తారు. అయితే ఇలా చొరబాట్లకు పాల్పడినవారిలో 15 మంది ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. ప్రస్తుతం ఇలా శిక్షణ పొందిన తొమ్మిది మంది క్రియాశీలకంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నారని సమాచారం. వారిలో కొందరు పాకిస్తాన్‌లో ఉండి, మరికొందరు కశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు సహకారం అందిస్తున్నారు.

**పాక్‌కు సైనిక విమానాలు..**

పహల్గాం దాడితో సరిహద్దుల్లో అలజడి వాతావరణం నెలకొంది. భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించినట్లు వార్తలు వచ్చాయి. తాజాగా టర్కీకి చెందిన పలు సీ-130 హెర్క్యులస్ విమానాలు పాక్‌లో ల్యాండ్ అయ్యాయి. ఈ విమానాల్లో సైన్యానికి అవసరమైన కార్గోను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, భారత్ కూడా అలర్ట్ అయ్యింది.

# భారత నావికాదళంలోకి రఫేల్ యుద్ధ విమానాలు

భారత సైనిక దళాల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో భారత్ ఇటీవలే ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ఒప్పందంపై ఇరు దేశాలూ సంతకాలు చేశాయి. భారత్, ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఈ భారీ ఒప్పందం విలువ 7.6 బిలియన్ డాలర్లు. అంటే భారత కరెన్సీలో రూ.64,000 కోట్లన్నమాట. ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు రానున్నాయి. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రాన్స్ ప్రభుత్వమే చూసుకుంటుంది. వాయుదళ శక్తిని పటిష్టం చేసే లక్ష్యంతో రఫేల్ యుద్ధ విమానాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. శక్తివంతమైన ఆధునిక ఆయుధ వ్యవస్థలను కలిగి ఉండే రఫేల్ యుద్ధ విమానాలు భారత నౌకాదళ పోరాట శక్తిని బలోపేతం చేయనున్నాయి. నాలుగేళ్లలో రఫేల్ యుద్ధ విమానాల సరఫరా ప్రారంభమయ్యే అవకాశం ఉందని



ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇక ఒప్పందం ప్రకారం.. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చుని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి.


# పాక్ గుండెల్లో గుబులు..

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ



జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది. సిమ్లా ఒప్పందంతో పాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.

## తెలుగు రాష్ట్రాల్లో వక్ఫ్ ఆస్తులు ఎన్నంటే..?




దేశంలో వక్ఫ్(సవరణ) చట్టం-2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. విపక్షాల అభ్యంతరాలను తోసిరాజని ఈ సవరణ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు అమల్లోకి వచ్చింది. అయితే వక్ఫ్(సవరణ) చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా పలు పార్టీలతో పాటు మైనారిటీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. మరోవైపు ఈ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఏయే రాష్ట్రాల్లో వక్ఫ్ ఆస్తులు ఎన్నున్నాయే దానిపై కేంద్రం తాజాగా ప్రకటన చేసింది. దేశంలో వక్ఫ్ ఆస్తులు అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఆ తర్వాతి స్థానాల్లో పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాలున్నాయని తెలిపింది. దేశంలో వక్ఫ్‌కు సంబంధించి 8,72,352 స్థిరాస్తులు, 16,713 చరాస్తులు ఉన్నాయని ప్రకటించింది. అలాగే ఇప్పటివరకు 994 వక్ఫ్ ఆస్తులను ఇతర అవసరాలకు కేటాయించినట్లు వివరించింది. ఉత్తరప్రదేశ్‌లో సున్నీల స్థిరాస్తులు 2,17,161, షియాల స్థిరాస్తులు 15,386 ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో 14,685 స్థిరాస్తులు, 85 చరాస్తులున్నట్లు తెలిపింది. తెలంగాణలో 45,682 స్థిరాస్తులు ఉన్నట్టు ప్రకటించింది.


## సంయమనం పాటించండి



**న్యూఢిల్లీ:** ఇండియా, పాకిస్థాన్ దేశాలు సంయమనం పాటించాలని డ్రాగన్ దేశం చైనా కోరింది. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రస్తుతం ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. మరో వైపు కొన్ని రోజుల నుంచి నియంత్రణ రేఖ వద్ద ఇరు దేశాల బలగాలు ఫైరింగ్‌కు పాల్పడితున్నాయి. ఈ నేపథ్యంలో చైనా విదేశాంగ ప్రతినిధి గువో జాయికున్ మీడియాతో మాట్లాడుతూ ఈ అభ్యర్థన చేశారు. ఇరు దేశాలు సంయమనం పాటిస్తాయని ఆశిస్తున్నామని, ఒకర్ని ఒకరు కలుసుకుని.. చర్చల ద్వారా విబేధాలను పరిష్కరించుకోవాలని, ప్రాంతీయ స్థిరత్వాన్ని, శాంతిని నెలకొల్పాలని భావిస్తున్నట్లు చైనా ప్రతినిధి జాయికున్ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల్ని చల్లార్చే ఎటువంటి చర్యనైనా స్వాగతిస్తామని చైనా పేర్కొన్నది. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు కొత్త ఉద్రిక్తతలకు దారి తీశాయి. నాలుగు ఏళ్ల తర్వాత మళ్లీ ఇండో, పాక్ బోర్డర్ వద్ద కాల్పులు ఘటనలు జరిగాయి. ఇక పెహల్గామ్ దాడికి తామే కారణమని చెప్పుకున్న ద రెసిస్టెన్స్ ఫ్రంట్.. ఇప్పుడు ఆ ఘటనతో తమకు బాధ్యత లేదని చెప్పుకున్నది. ఉగ్రదాడి ఘటనపై తటస్థ విచారణకు సహకరించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కోరారు. భారత్ మాత్రం ప్రతీకార చర్యగా సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసింది. కశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఇండ్లను కూల్చివేస్తోంది.

## వారి ప్రాణాలను అడ్డంపెట్టుకుని రాష్ట్ర హెూదా అడగబోను : జమ్ముకశ్మీర్ సీఎం





పహల్గాంలో అతిథులను కాపాడుకోవడంలో తాను విఫలమయ్యానని జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా ఆయన ప్రకటన చేశారు. అయితే ఆ 26 మంది ప్రాణాలను అడ్డంపెట్టుకొని తాను రాష్ట్రహెూదాను డిమాండ్ చేయబోనని ఆయన హామీ ఇచ్చారు. జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు ఆ డిమాండ్ సరికాదని, మరేదైనా రోజు ఆ డిమాండ్ లేవనెత్తుతానని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిపై చర్చించేందుకు జమ్ముకశ్మీర్ అసెంబ్లీ సోమవారం అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. 'ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పని చేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయి' అని అన్నారు. పహల్గాం దాడి తర్వాత తాపే ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహెూదా కోసం డిమాండ్ చేయాలని ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదని చెప్పారు. గతంలో రాష్ట్రహెూదా అడిగామని, భవిష్యత్తులో కూడా అడుగుతామని అన్నారు. కానీ, ఇప్పుడు 26 మంది ఆమాయకులు చనిపోయారని, ఇలాంటి సమయంలో రాష్ట్ర హెూదా ఇవ్వండని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ప్రజలు తమకు మద్దతిస్తే తీవ్రవాదం, ఉగ్రవాదం అంతమవుతాయని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఇది అందుకు ఆరంభమని చెప్పారు. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదని అన్నారు. తాము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలమని, కానీ, తమకు ప్రజల మద్దతు అవసరమనిని అబ్దుల్లా అసెంబ్లీలో చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా తాను వారిని కాపాడలేకపో యానని అన్నారు. కాగా ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపారు. ఒక్కొక్కరిని మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. మృతుల్లో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ ఉన్నారు.




# బిజినెస్



## పారిశ్రామికోత్పత్తి పడక

- నాలుగేళ్ల కనిష్టానికి పతనం
- 2024-25లో 4 శాతానికి పరిమితం
- తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల వెలవెల
- మార్చిలోనూ 3 శాతమే



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందన్న కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రగల్భాలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామిక రంగం ఉత్పత్తిలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. అధిక ధరలతో ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా కొనుగోళ్లు తగ్గి పారిశ్రామిక ఉత్పత్తి పడకేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) పెరుగుదల 4 శాతానికి పరిమితమయ్యింది. ఇది గడిచిన నాలుగేళ్లలో అత్యల్పం కావడం గమనార్హం. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్ఎస్ఒ) సోమవారం ఐఐపి గణాంకాలను విడుదల చేసింది. ఇందులో ప్రధాన రంగాలన్నీ ఉత్పత్తిలో వెనుకబడిపోయాయి. కోవిడ్ తర్వాత ఇదే తక్కువ వృద్ధి కావడం గమనార్హం. ఇంతక్రితం 2023-24లో ఐఐపి 5.9 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2022-23లో 5.1 శాతం, 2021-22లో 11.4 శాతం వృద్ధి చోటు చేసుకున్నాయి కరోనా సమయం 2020-21లో మైనస్ 8.4 శాతం ప్రతికూల వృద్ధిని చవిచూసింది. ఆ తర్వాత గతేడాది అత్యల్పంగా పడిపోయింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ముఖ్యంగా తయారీ రంగం అత్యంత పేలవ ప్రదర్శన కనబర్చగా.. మైనింగ్, విద్యుత్ రంగాల ఉత్పత్తి పడకేసింది.

**ప్రధాన రంగాల క్షీణత..**


2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నెలలోనూ పారిశ్రామికోత్పత్తిలో పెద్ద పురోగతి కానరాలేదు. ఎన్ఎస్ఒ గణంకాల ప్రకారం.. మార్చి నెలలో ఐఐపి 3 శాతం పెరుగుదలతో సరిపెట్టుకుంది. 2024 మార్చిలోని 5.5 శాతంతో పోల్చితే దాదాపు సగానికి పడిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోని 2.7 శాతంతో పోల్చితే స్వల్పంగా పెరిగినప్పటికీ.. ఇది భారత దేశ ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం సరిపోదు. ఇదే సమయంలో గనుల రంగం 1.3 శాతం వృద్ధిని నమో దు చేయగా.. గడిచిన నెలలో ఏకంగా 0.4 శాతానికి పడకేసింది. విద్యుత్ రంగం గడిచిన మార్చిలో 6.3 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం గతేడాది ఇదే నెలలో ఏకంగా 8.6 శాతం వృద్ధిని సాధించింది.

కొనలేకపోతున్నారు..

గడిచిన నెలలో వాహనాలు, గృహోపకరణాల లాంటి వినియమ వస్తువుల ఉత్పత్తి 6.6 శాతానికి మందగించింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 9.5 శాతం వృద్ధిని సాధించింది. 2025 ఫిబ్రవరిలో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి 2.4 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం ఏడాది ఈ విభాగం ఉత్పత్తి 7 శాతం పెరిగింది. ఈ ఏడాది మార్చిలో కాస్మోటిక్స్, ఆహారం, పానీయాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 4.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 5.2 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.8 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 7.4 శాతంగా నమోదయ్యింది. కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి 2.3 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 6.1 శాతం పెరుగుదలను సాధించింది.

## ఉద్రిక్త వేళలోనూ కొనుగోళ్లు

### సెన్సెక్స్ 1000 పాయింట్ల ర్యాలీ




ముంబయి : భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలోనూ మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు.

ముఖ్యంగా రిలయన్స్ ఇండిస్టీస్, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1006 పాయింట్లు లేదా 1.27 శాతం పెరిగి 80,218.37కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 289 పాయింట్లు లేదా 1.40 శాతం లాభపడి 24,328 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30 సూచీల్లో 23 లాభాలను నమోదు చేశాయి. రిలయన్స్ ఇండిస్టీస్ సూచీ అత్యధికంగా 5.27 శాతం పెరిగింది. గత కొన్ని రోజులుగా విదేశీ సంస్థాగత మదుపర్లు భారత ఈక్విటీల్లో కొనుగోళ్లు చేపడుతున్నారు. ఇది మార్కెట్‌లో విశ్వాసాన్ని బలోపేతం చేసింది. టారిఫ్‌ల విషయంలో అమెరికా-చైనాల మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం కుదరొచ్చన్న సంకేతాలు కూడా అంతర్జాతీయ మార్కెట్లతో పాటు భారత మార్కెట్లు రాణించడానికి కారణమని నిపుణులు భావిస్తున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అల్ట్రాటెక్ సివెంట్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎటర్నల్ షేర్లు అధిక నష్టాలను చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు బ్యారెల్ ధర 66 డాలర్లుగా నమోదయ్యింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకింగ్ రంగ షేర్లు రాణించిన వాటిలో ఉన్నాయి.

మార్కెట్లు రాణిస్తున్నప్పటికీ.. భౌగోళిక ఉద్రిక్తతలను కొనసాగుతున్న వేళ రిటైల్ మదుపర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎపి, టిజిల్లో జియో ఎయిర్ ఫైబర్‌కు అత్యధిక వాటా

హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జియో ఎయిర్ ఫైబర్ సేవల ద్వారా 5జి ఫిక్స్ డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఎఫ్‌డబ్ల్యుఎ) విభాగంలో తన ఆధిపత్యాన్ని మరింత బల పరుచుకున్నట్లు రిలయన్స్ జియో తెలిపింది. ట్రాయ్ ఫిబ్రవరి 2025కి విడుదల చేసిన గణంకాల ప్రకారం.. తమ సంస్థ తెలుగు రాష్ట్రాల్లో 5జి ఎఫ్‌డబ్ల్యుఎలో 84 శాతం వాటాను పొందినట్లు పేర్కొంది. ఇక్కడ తమకు 4,27,439 యాక్టివ్ చందాదారులున్నారని తెలిపింది.




## స్టింగ్ మేటావర్స్ రైట్ ఇష్యూకు విశేష స్పందన

ముంబయి : టెక్ కంపెనీ స్టింగ్ మెటావర్స్ లిమిటెడ్ రైట్ ఇష్యూకు విశేష స్పందన లభించింది. విజయవంతంగా తమ రైట్ ఇష్యూను ముగించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ ఇష్యూలో పబ్లిక్ ఇన్వెస్టర్ల నుంచి రూ.49.25 కోట్ల నిధులు సమీకరించినట్లు తెలిపింది.

దీంతో 94,71,445 షేర్లను జారీ చేయడం ద్వారా తమ సంస్థలో పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 19 శాతానికి పెరిగిందని పేర్కొంది. తమ రైట్ ఇష్యూకు రూ.100 కోట్ల ఓవర్‌సబ్‌స్క్రైబ్ లభించిందని తెలిపింది.

## ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌కు రూ.304 కోట్ల లాభాలు

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ 58 శాతం తగ్గుదలతో రూ.304 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.724 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.9,861 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన క్యూ4లో రూ.11,308 కోట్లకు పెరిగింది.

బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.88 శాతం నుంచి 1.87 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.60 శాతం నుంచి 0.53 శాతానికి తగ్గాయి.

## ఐపిఎల్ లో పొట్టు పొట్టు కొట్టిన వైభవ్.. రివార్డు ప్రకటించిన బిహార్ సిఎం




ఐపిఎల్ 2025లో కేవలం 35 బంతుల్లోనే శతకం బాది.. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో రాజస్థాన్ యువ బ్యాటర్ ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అతి పిన్న వయసులో సెంచరీ కొట్టిన తొలి ప్లేయర్ గా, అతి తక్కువ బంతుల్లో శతకం సాధించిన తొలి భారత క్రికెటర్ గా, ఓవరాల్ గా రెండో క్రికెటర్ గా పలు రికార్డులను నెలకొల్పాడు. ఈ క్రమంలో వైభవ్ పై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఇక బీహార్ కు చెందిన వైభవ్ ను ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసిస్తూ.. రూ.10 లక్షల రివార్డును ప్రకటించింది.కాగా, నిన్న రాత్రి గుజరాత్ జట్టుతో జరిగిన కీలక మ్యాచ్ లో రాజస్థాన్ బంపర్ విక్టరీ కొట్టింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 209 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ కేవలం రెండు వికెట్లు కోల్పోయి గెలుపొందింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సిక్సులతో స్టేడియాన్ని హోరెత్తించాడు. మొదట కేవలం 17 బంతుల్లోనే అర్ధశతకం బాదిన సూర్య వంశీ.. తర్వాత 38 బంతుల్లోనే 7 ఫోర్లు, 11 సిక్సులతో 101 పరుగులు చేసి గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశాడు. మరో ఓపెనర్ యశస్వీ జైస్వాల్(70) అర్ధ శతకంతో రాణించాడు.

## భళా బెంగళూరు

**టైటిలే లక్ష్యంగా ముందుకు**

ఐపిఎల్ సీజన్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి) అసాధారణ ఆటతో అదరగొడుతోంది. ఇప్పటి వరకు పది మ్యాచ్‌లు ఆడిన ఛాలెంజర్స్ ఏకంగా ఏడు మ్యాచుల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణి స్తూ వరుస విజయాలను సొంతం చేసుకుంటోంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా ఈసారి బరిలోకి దిగిన బెంగళూరు అసాధారణ ఆటతో అందరిని అశ్చర్యంలో ముంచెత్తుతోంది. సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. కోహ్లి అత్యంత నిలకడైన బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలుస్తున్నాడు. కోహ్లి పది మ్యాచుల్లో ఇప్పటికే 443 పరుగులు చేశాడు.ఇందులో ఆరు అర్ధ సెంచరీలు కూడా ఉండడం విశేషం. సహచర ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో కలిసి దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ జట్టుకు మెరుగైన ఆరంభాన్ని అందిస్తున్నాడు. జట్టు విజయాల్లో బెంగళూరు ఓపెనర్లు సాల్ట్, కోహ్లిలు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. దేవ్‌దుత్ పడిక్కల్ కూడా నిలకడగా బ్యాటింగ్ చేస్తున్నాడు. కీలక ఇన్నింగ్స్‌లతో జట్టు విజయాల్లో తనవంతు పాత్ర పోషిస్తున్నాడు. టాప్3లోని బ్యాటర్లు మెరుగైన ఆటను కనబరుస్తుండడం జట్టుకు అతి పెద్ద ఊరటగా చెప్పాలి. ఇక కెప్టెన్ రజత్ పటిదార్ కూడా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు.కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్‌లోనూ సత్తా చాటుతున్నాడు. అతనికి సీనియర్లు కోహ్లి, హాజిల్‌వుడ్, కృనాల్ పాండ్య తదితరులు సలహాలు, సూచనాలను అందిస్తున్నారు. వీరందరి అండతో పటిదార్ జట్టును విజయపథంలో నడిపించడంలో సఫలమవుతున్నాడు. యువ ఆటగాళ్లు జితేశ్ శర్మ, టిమ్ డేవిడ్‌లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ జట్టుకు అండగా నిలుస్తున్నారు.



బౌలింగ్‌లో కృనాల్, హాజిల్‌వుడ్, సుయాశ్ శర్మ తదితరులు మెరుగ్గా రాణిస్తున్నారు. ఇలా ప్రతి ఆటగాడు తన వంతు బాధ్యతను సమర్థంగా పోషిస్తుండడంతో బెంగళూరు సీజన్‌లో టాప్‌లోకి దూసుకెళ్లింది.ట్రోఫీపై కన్ను..వరుస విజయాలతో దూకుడు మీదున్న బెంగళూ రు ఈసారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. గతానికి భిన్నంగా ఈ సీజన్‌లో ఛా లెంజర్స్ అత్యంత నిలకడైన ఆటను కనబరుస్తోం ది. ఇప్పటికే ఏడు విజయాలు సాధించి దాదాపు ప్లేఆఫ్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. మిగిలిన నాలుగు మ్యాచుల్లో కనీసం ఒక్క దాంట్లో గెలిచి నా నాకౌట్‌కు చేరుకోవడం ఖాయం. ఇప్పటికే ప్లేఆఫ్ బెర్త్ దాదాపు ఖరారు కావడంతో బెంగళూరు ఇక టైటిల్‌పై కన్నేసింది. లీగ్ దశలో మరి న్ని విజయాలు సాధించి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసుకోవాలని తహతహలాడుతోంది. ప్రస్తుతం జట్టు ఆటను గమనిస్తే ఈ సీజన్‌లో బెంగళూరు టైటిల్ సాధించే అవకాశాలు మెరుగ్గా కనిపిస్తున్నాయి. చివరి వరకు ఇదే జోరును కొనసాగిస్తే బెంగళూరు ఐపిఎల్ ట్రోఫీ కలను నెరవేర్చుకోవడం ఖాయం. టోర్నీ ఆరంభం నుంచి ఐపిఎల్‌లో కొనసాగుతున్న బెంగళూరు

# జాతీయం – అంతర్జాతీయం

## తమిళనాడు మంత్రులు సెంథిల్ బాలాజీ, పొన్ముడి రాజీనామాలు



ఎం.ఎల్.స్టాలిన్ నేతృత్వంలోని రాష్ట్ర మంత్రివర్గం నుండి తమిళనాడు మంత్రులు వి.సెంథిల్ బాలాజీ, కె. పొన్ముడి రాజీనామా చేశారని, గవర్నర్ దానిని ఆమోదించారని రాజ్‌భవన్ ఆదివారం తెలిపింది. వారి రాజీనామాలను ఆమోదించాలని ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్ చేసిన సిఫార్సును గవర్నర్ ఆర్.ఎన్. రవి ఆమోదించారని రాజ్‌భవన్ ప్రకటన పేర్కొంది. సెంథిల్ బాలాజీ ఈడి దర్యాప్తును ఎదుర్కొంటున్నారు. 'పదవా లేక స్వేచ్ఛా ఏదో ఒకటి ఎంచుకోండి' అంటూ సుప్రీంకోర్టు బుధవారం స్పష్టం చేసింది.

ఒకవేళ మంత్రి పదవి నుంచి దిగిపోకపోతే బెయిల్‌ను కూడా రద్దు చేస్తామని హెచ్చరించింది. ఇక ఒక సెక్స్ వర్కర్ విషయంలో పొన్ముడి చేసిన శైవ వైష్ణవ వ్యాఖ్యలపై పెద్ద దుమారమే రేగింది. దీనిపై మద్రాస్ హైకోర్టు తర్వాత స్వయంగా విచారణ ప్రారంభించింది. ఆయనను పార్టీ కీలక పదవి నుంచి తొలగించినప్పటికీ, ప్రతిపక్ష పార్టీలు, ఇతర వర్గాల నుండి ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలనే డిమాండ్లు వచ్చాయి. ఇదివరలో సెంథిల్ బాలాజీ నిర్వహించిన ఎలక్ట్రిసిటీ శాఖను ఇకపై ట్రాన్స్‌పోర్ట్ మంత్రి ఎస్.ఎస్. శివశంకర్ నిర్వహిస్తారు. కాగా సెంథిల్ బాలాజీ నిర్వహించిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖను హౌజింగ్ మినిష్టర్ ఎస్.ముతుస్వామికి అప్పగించారు. మరోవైపు పొన్ముడి నిర్వహించిన అటవీ శాఖను పాడిపరిశ్రమ మంత్రి ఆర్.ఎస్.రాజకన్నప్పన్‌కు కేటాయించారు. గమనించాల్సిన విషయం ఏమిటంటే పద్మనాభపురం ఎంఎల్‌ఎ టి.మనో తంగరాజ్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన సిఫార్సును కూడా గవర్నర్ రవి ఆమోదించారు. ఇదివరలో కేబినెట్‌ను పునర్వవస్థీకరించినప్పుడు రాజకన్నప్పన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించారు. కానీ ఇప్పుడు మళ్లీ కేబినెట్‌లోకి తీసుకుంటున్నారు. ఆయన సోమవారం సాయంత్రం 6 గంటలకు మంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారని రాజ్‌భవన్ తన ప్రకటనలో తెలిపింది.


## భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..



భారతదేశంపై అణుబాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయుధాలకు తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది.

తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి. ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికీ వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణి నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు.

## అట్టారి మీదుగా 509 మంది పాక్ జాతీయుల నిష్క్రమణ



పాకిస్తాన్‌కు చెందిన 12 కేటగరీల స్వల్పకాలిక వీసాదారులకు దేశం వీడివెళ్లేందుకు గడువు ఆదివారం ముగియగా శుక్రవారం నుంచి మూడు రోజుల్లో తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులతో సహా 509 మంది పాకిస్తానీ జాతీయులు అట్టారి వాఘా సరిహద్దు మీదుగా భారత్ నుంచి నిష్క్రమించినట్లు అధికారులు వెల్లడించారు. పంజాబ్‌లో గల ఆ అంతర్జాతీయ సరిహద్దు మీదుగా 14 మంది దౌత్యవేత్తలు, అధికారులు సహా 745 మంది భారతీయులు పాకిస్తాన్ నుంఇ తిరిగి వచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు ఈ నెల 22న పర్యాటకులు సహా 26 మందిని హతమార్చిన తరువాత 'దేశం వీడివెళ్లండి' అని పాకిస్తానీ జాతీయులకు ప్రభుత్వం నోటీస్ జారీ చేసింది. ఆదివారం అట్టారి వాఘా సరిహద్దు మీదుగా తొమ్మిది మంది దౌత్యవేత్తలు, అధికారులతో సహా 237 మంది పాకిస్తానీ జాతీయులు భారత్‌ను వీడి వెళ్లారని, శనివారం 81 మంది, శుక్రవారం 191 మంది పాకిస్తానీ జాతీయులు అలా వెళ్లిపోయారని అధికారులు 'పిటిఐ'తో చెప్పారు. కొంత మంది పాకిస్తానీలు విమానాశ్రయాల ద్వారా కూడా దేశం వదలి వెళ్లి ఉండవచ్చునని, అయితే, పాకిస్తాన్‌తో భారత్‌కు నేరుగా విమాన సర్వీసుల అనుసంధానం లేనందున వారు ఇతర దేశాలకు వెళ్లి ఉండవచ్చునని అధికారులు తెలిపారు.

### పహల్గామ్ ఉగ్రదాడి..

## 16 పాక్ యూట్యూబ్ ఛానళ్లపై నిషేధం

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తానీయులను భారత్ నుంచి వెళ్లిపోవాల్సిందిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడికి పాల్పడిన వారికోసం భారత ఆర్మీ కాశ్మీరను జల్లెడపడుతోంది. ఇప్పటికే పలువురు ఉగ్రవాదులకు సంబంధించిన ఇళ్లను ధ్వంసం చేశారు. తాజాగా భారత్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ సహా పలువురు పాకిస్థానీయుల ఛానళ్లపై నిషేధం విధించింది. రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన కంటెంట్, తప్పుడు కథనాలను వ్యాప్తి చేసినందుకు 16 పాకిస్తానీ యూట్యూబ్ ఛానెల్‌లను నిషేధించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 3.5 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్‌లతో కొనసాగుతున్న షోయబ్ అక్తర్ యూట్యూబ్ ఛానెల్‌ను కూడా నిషేధించారు. దాదాపు 63 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్న నిషేధిత ప్లాట్‌ఫామ్‌లలో డాన్ న్యూస్, సమా టీవీ, ARY న్యూస్, బోల్ న్యూస్, రఫ్తార్, జియో న్యూస్, సునో న్యూస్ వంటి ప్రధాన పాకిస్తానీ వార్తా ఛానెల్‌లు ఉన్నాయి. ఇర్షాద్ భట్టి, అస్మా షిరాజీ, ఉమర్ చీమా, మునీబ్ ఫరూక్ వంటి జర్నలిస్టులు నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానెల్స్ తోపాటు ది పాకిస్తాన్ రిఫరెన్స్, సమా స్పోర్ట్స్, ఉజైర్ క్రికెట్, రజి నామా వంటి ఇతర ఛానెల్స్ ను నిషేధించారు.

## నీళ్లు ఇవ్వకపోతే.. నెత్తురు పారుతుంది



సింధూ జలాల నిలిపివేతకు భారతదేశం తీసుకున్న నిర్ణయంపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) చీఫ్ బిలావల్ భుట్టో జర్దారీ మండిపడ్డారు. భారత్‌కు ఘాటు హెచ్చరికలు వెలువరించారు. ఇక్కడ సింధు జలాలు పొంగిపొర్లుతాయా? లేదా అక్కడ మీ భారతీయ రక్తం కట్టలు తెంకుంటుందా? చూద్దామా అని ఈ యువ నేత రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దిగారు. సింధూ నది పాకిస్థాన్‌ది. దీనిని ఏ శక్తి కాదనలేదు. ఇక్కడి ఈ నీటి కోసం పాకిస్థాన్ నెత్తురుపారిస్తుందని కట్టుబాట్లను వీడి పిపిపి నేత వ్యాఖ్యానించారు. శుక్రవారం ఇక్కడ జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన జనం హూషార్ మధ్య మాట్లాడారు. ఈ క్రమంలో భుట్టో ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ కానీ అంతర్జాతీయ సమాజం కానీ ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలను సహించబోదని, సింధూ జలాల నిలిపివేత మోడీకే కాదు ఎవరికి సాధ్యం కాదని బిలావల్ హెచ్చరించారు. పాకిస్థాన్ తరతరాల నాగరికతకు , ప్రత్యేకించి మెహెంజోదారో శాసనాల్లో లిఖించి ఉంది. ఇక్కడి సింధూ జలాలకు పాకిస్థాన్ నిక్కమైన నిజమైన కాపలాదారు. హక్కుదారు, హక్కును కాదనే శక్తిని తిప్పికొడుతామని పిపిపి నేత తెలిపారు. ఈ జూనియర్ భుట్టే గతంలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రిగా వ్యవహరించాడు. భారత ప్రభుత్వ వైఫల్యంతో కశ్మీర్‌లో పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటే, దీనిని కప్పిపుచ్చుకోవడానికి మోడీ సర్కారు ఈ విధంగా నిందలకు దిగుతోందని, ఇటువంటి చర్యలు చెల్లనేరవని భుట్టో హెచ్చరించారు.

## లెబనాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం ..



బీరుట్ : ఇజ్రాయిల్ దళాలు మరోసారి లెబనాన్‌పై విరుచుకుపడ్డాయి. ఆదివారం బీరుట్ దక్షిణశివారు ప్రాంతాలపై ఇజ్రాయిల్ జెట్‌లు బాంబుల వర్షం కురిపించాయి. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంపై ఇజ్రాయిల్ చేసిన మూడవ దాడి ఇది. ఆదివారం తెల్లవారుజామున దక్షిణ లెబనీస్ గ్రామమైన హల్టాలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక వ్యక్తి మరణించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. అయితే హిజ్బుల్లా సభ్యుడు లక్ష్యంగా దాడులు జరిపామని, అతను మరణించాడని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. దాడి అనంతరం ఆ ప్రాంతమంతటా భారీ ఎత్తున పొగ కమ్ముకుంది. రెండు భవనాల మధ్య ఉన్న లోహపు గుడారం వంటి నిర్మాణంపై మూడు బాంబులు పడినట్లు స్థానిక మీడియా జర్నలిస్ట్ వెల్లడించారు. పూర్తిగా దగ్ధమైన రెండు ట్రక్కుల ఫోటోలు సోషల్‌మీడియాలో కనిపిస్తున్నాయి. ప్రాణనష్టంపై నివేదికలు విడుదల కావాల్సి వుంది. ఉగ్రవాద సంస్థ హిజ్బుల్లాకి చెందిన జిపిఎస్‌తో కూడిన క్షిపణుల నిల్వలపై దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. అటువంటి పరికరాలను నిల్వ చేయడం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దాడికి గంట ముందు ఇజ్రాయిల్ హెచ్చరికను జారీ చేసింది. హదత్ ప్రాంతంలోని హిజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది. నివాసితులు ఆప్రాంతం నుండి దాదాపు 300 మీటర్ల దూరం తరలి వెళ్లాలని హెచ్చరించింది.

బీరుట్‌పై దాడికి ముందు అల్-జామస్ పరిసరాల సమీపంలోని కొన్ని ప్రాంతాల్లో యుద్ధవిమానాల సైరన్‌లు వినిపించాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. స్థానికులను హెచ్చరించేందుకు గాల్లోకి కాల్పులు కూడా జరిగాయని అన్నారు. పలు కుటుంబాలు ప్రాణ భయంతో పరుగులు తీశారని అన్నారు. ఇజ్రాయిల్ దాడిని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ ఖండించారు. కాల్పుల విరమణకు హామీ ఇచ్చిన అమెరికా, ఫ్రాన్స్‌లు ఈ దాడికి సమాధానమివ్వాలని అన్నారు. దాడులను నిలిపివేయాల్సిందిగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## కస్తూరిరంగన్‌కు ప్రధాని మోడీ నివాళి




భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. ఆయనకు మోడీ నివాళులు అర్పించారు. ఆదివారం ప్రధాని మోడీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర, విద్యా రంగాలకు, ముఖ్యంగా భారత అంతరిక్ష కార్యక్రమాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో కస్తూరిరంగన్ చేసిన విశేష కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని చెప్పారు. ఆయన నాయకత్వంలో ఇస్రోకు నూతన గుర్తింపు లభించిందని, ఆయన మార్గదర్శకత్వంలో పురోగమించిన అంతరిక్ష కార్యక్రమం దేశానికి ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చిపెట్టిందని మోడీ కొనియాడారు, ప్రస్తుతం భారత్ వినియోగిస్తున్న అనేక ఉపగ్రహాలు కస్తూరిరంగన్ పర్యవేక్షణలోనే ప్రయోగించిన విషయాన్ని మోడీ గుర్తు చేసుకున్నారు. నూతన విద్యా విధానం (ఎన్ఇపి) రూపకల్పనలో డాక్టర్ కస్తూరిరంగన్ కీలక పాత్ర పోషించారని ప్రధాని తెలియజేశారు. 21వ శతాబ్దానికి అనుగుణంగా భవిష్యత్ దృక్పథంతో కూడిన విద్యా వ్యవస్థ ఆవిష్కరణకు ఆయన ఎంతో దోహదం చేశారని మోడీ చెప్పారు. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన, ఆవిష్కరణలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మోడీ అన్నారు. దేశ నిర్మాణం కోసం కస్తూరిరంగన్ అందించిన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని అంటూ ప్రధాని ఆయనకు వినమ్ర నివాళులు అర్పించారు. అంతకు ముందు శుక్రవారం కూడా ప్రధాని మోడీ 'ఎక్స్' వేదికగా కస్తూరిరంగన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, దేశ శాస్త్ర, విద్యా రంగ ప్రస్థానంలో ఆయన ఒక శిఖర సమానులు అని అభివర్ణించిన విషయం విదితమే.

## ఫిలిప్పినో ఉత్సవంలోకి దూసుకుపోయిన వాహనం..

వాంకూవర్‌లో శనివారం రాత్రి ఒక ఫిలిప్పినో సమాజం ఉత్సవంలో జనంమీదికి ఒక వ్యక్తి తన వాహనంతో దూసుకుపోయిన ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది వ్యక్తులు మరణించారని కెనడా పోలీసులు ఆదివారం 'ఎక్స్' పోస్ట్‌లో వెల్లడించారు. తాము దుర్ఘటన స్థలంలో 30 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశామని, అతను తమకు 'పరిచయమే' అని పోలీసులు తెలిపారు. అనుమానితుని మొదట జనం వెంటపడి పట్టుకున్నారు. ఈ ఘటనలో కొందరు గాయపడ్డారు. 'ఈ సమయంలో ఈ ఘటన ఉగ్ర చర్య కాదని మాకు నమ్మకం' అని వాంకూవర్ పోలీసులు 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈస్ట్ 41వ అవెన్యూ, ఫ్రేజర్ స్ట్రీట్ సమీపంలో శనివారం రాత్రి 8 తరువాత ఈ దుర్ఘటన సంభవించింది. ఫిలిప్పినో హీరో ఒకరి ఉత్సవం లాపులాపు డే బ్లాక్ పార్టీ ఆ ప్రదేశంలో జరుగుతోంది. 'వాంకూవర్‌లో శనివారం రాత్రి లాపులాపు ఉత్సవంలో భయానక ఘటన జరిగిందని విని దిగ్భ్రాంతి చెందాను' అని కెనడా ప్రధాని మార్క్ కార్నీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. వాంకూవర్ మేయర్ కెన్ సిమ్, బ్రిటిష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఎబీ కూడా 'ఎక్స్'లో ఇటువంటి అభిప్రాయాలే వ్యక్తం చేశారు. కెనడా ఫెడరల్ ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. బ్రిటిష్ కొలంబియాలో అతిపెద్ద వలసదారుల బృందాల్లో ఒకటైన ఫిలిప్పినో కెనడియన్ సమాజం సాంస్కృతిక సేవలకు గుర్తింపుగా ప్రావిన్స్ ప్రభుత్వం ఏప్రిల్ 27ను లాపులాపు డేగా 2023లో ప్రకటించింది.

## రష్యాకు మద్దతుగా ఉత్తర కొరియా

రష్యా-ఉక్రెయిన్ ల మధ్య జరుగుతున్న పోరులో రష్యాకు మద్దతుగా తన బలగాలను పంపినట్లు ఉత్తర కొరియా తొలిసారిగా ధృవీకరించింది. కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సైన్యం ఆధీనంలో ఉన్న రష్యన్ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో తమ దళాలు దోహదపడ్డాయని తెలిపింది. ఈ విషయాన్ని ఉత్తర కొరియా అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కెసిఎన్ఎ)కి సోమవారం అందించిన ఒక ప్రకటనలో పేర్కొంది. పాలక వర్కర్స్ పార్టీ సెంట్రల్ మిలిటరీ కమిషన్, మాస్కో మరియు ప్యోంగ్యాంగ్ మధ్య పరస్పర రక్షణ ఒప్పందంలో భాగంగా ఆ దేశ నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ రష్యన్ దళాలతో పాటు యుద్ధానికి తమ దళాలను పంపారని తెలిపింది. ఉక్రెయిన్ నయా-నాజీ ఆక్రమణదారుల విధానాలను అమలు చేస్తూ ఆక్రమించిన కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేయడానికి రష్యన్ సాయుధ దళాలకు సహకరిస్తూ సైన్యాన్ని మోహరించామని తెలిపింది.

## పిఒకె లో ఆకస్మిక భారీ వరదలు

పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఒకె)లో రెండు రోజులుగా ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. దీనితో ఇక్కడి జనం అతలాకుతలం అవుతున్నది. జీలం నది జలాలను భారతదేశం తన భూభాగంలోకి విడుదల చేయడంతో ఈ వరదల ముప్పు తలెత్తిందని పాకిస్థాన్ అధికారిక నిరసన వ్యక్తం చేసింది.

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య దౌత్యయుద్ధానికి తోడుగా ఇప్పుడు నదీజలాల వివాదం రగులుకుంది. పిఒకెలోని హట్టియన్ బాలాలో ఇప్పుడు జల అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. స్థానికులలో భయాందోళనలు నెలకొన్నాయి. దూర ప్రాంతాలకు తరలివెళ్లేందుకు వారు సిద్ధం అయ్యారు. భారతదేశం ప్రతీకార ధోరణితోనే జీలం నది నీళ్లను శనివారం వదిలిపెట్టిందని పాకిస్థాన్ ఆరోపించింది. ముందుగా సంబంధిత అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. దీనితో వరదల ముప్పు తలెత్తిందని తెలిపారు. పిఒకెలోని ప్రధాన నగరం ముజఫరాబాద్ పరిసర ప్రాంతాలలో నీటి మట్టం విపరీతంగా పెరిగింది. కాలువలు గట్టు తెంచుకుని ఉరుకుతున్నాయి. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని అక్కడి వారు తెలిపారు. పలుప్రాంతాలలో వాటర్ ఎమర్జెన్సీ విధించారు. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశాలు వెలువరించారు. జీలం నది ఒడ్డునే ఉన్న హట్టియన్ ప్రాంతంలో పరిస్థితి దిగజారుతోంది. స్థానికులను అక్కడి మసీదుల మైక్‌ల ద్వారా హెచ్చరిస్తున్నారు. ఎత్తైన ప్రాంతాలకు వెళ్లి తలదాచుకోవాలని కోరుతున్నారు, దీనితో నది వెంబడి జనం ఉరుకులు పరుగులు , గందరగోళం నెలకొంది. కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ వద్దకు చేరిన నీరు ఉధృత రూపంలో పిఒకెలోని ఛకోటి ప్రాంతాన్ని చుట్టుముట్టింది. తమ దేశంపై భారతదేశం అప్రకటిత జల యుద్ధానికి దిగిందని అక్కడి వారు వాపోతున్నారు. ఇది పూర్తిగా అంతర్జాతీయ కట్టుబాట్లకు విరుద్ధం. కుదుర్చుకున్న నదీ జలాల ఒప్పందాలను తీసి గట్టున పెట్టడమే అని విమర్శించారు.

## ముంబయి ఇడి భవనంలో ఘోర అగ్ని ప్రమాదం



దక్షిణ ముంబయిలో ఆదివారం తెల్లవారు జామున ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కార్యాలయ భవనంలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించిందని, అయితే, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం ఏమీ జరగలేదని అధికారులు వెల్లడించారు. బల్లార్డ్ ఎస్టేట్ ప్రాంతంలోని కైజర్ ఇ హింద్ భవనంలో ఆదివారం తెల్లవారు జామును సుమారు 2.31 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. ఇడి కార్యాలయం ఉన్న ఐదు అంతస్తుల భవనంలోని నాలుగవ అంతస్తులో మొదలైన మంటలు గంటలపాలు ప్రజ్వరిల్లాయని, వాటిని చివరకు అదుపు చేశారని అధికారులు వివరించారు. షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు లేచాయని, ఫర్నిచర్, కప్‌బోర్డులు, విద్యుత్ సాధనాలు ధ్వంసం అయ్యాయని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. పోలీస్ బృందాలు ఆ ప్రదేశంలో ఉన్నట్లు, పంచనామా నిర్వహిస్తున్నట్లు, మరింత దర్యాప్తు సాగుతున్నట్లు ఆయన తెలియజేశారు. కాగా, తెల్లవారు జామున సుమారు 4.17 గంటలకు ముంబయి ఫైర్ బ్రిగేడ్ అగ్ని ప్రమాదాన్ని లెవెల్ 3కి పెంచింది. దానిని ఘోర అగ్ని ప్రమాదంగా పరిగణిస్తారు. మంటల నియంత్రణకు ఎనిమిది ఫైరింజన్లు, ఆరు జెట్టీలు, వాటర్ ట్యాంకర్లు, ఇతర పరికరాలను నియోగించినట్లు ఫైర్ బ్రిగేడ్ అధికారి ఒకరు తెలిపారు. కార్యాలయం లోపల పలు పత్రాలు, పరికరాలు ధ్వంసమైనట్లుగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.



# చక్కని ఆరోగ్యం

## ఈ లక్షణాలు కనుక మీలో కనిపిస్తే ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అయినట్లేనట..



ఎంతో మంది ఆడవాళ్లు పెళ్లయిన తర్వాత ఎక్కువగా ఆలోచించేది.. అమ్మ అని ఎప్పుడు పిలిపించుకుంటామా అని.. అమ్మ అవడం అనేది ఒక అద్భుతం.. అయితే మహిళల్లో గర్భం దాల్చేటప్పుడు చాలా మందికి ప్రెగ్నెన్సీలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయట. వీటిని చూసే ప్రెగ్నెన్సీ అని కన్ఫర్మ్ చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. అయితే ఆ లక్షణాలు ఏమిటి.. అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా ప్రతి నెల ఖచ్చితంగా రావాల్సిన పీరియడ్ మిస్ అవ్వగానే డౌట్ వస్తుంది. మార్నింగ్ కూడా సిక్నెస్ మొదలవగానే కన్ఫర్మ్ అవుతుంది. వీటిని ఫస్ట్ సైన్స్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అని అంటారు. ఇక ఇవే కాకుండా ఇంకా కొన్ని లక్షణాలు కూడా ఉన్నాయి. అవి ప్రెగ్నెన్సీ మొదటి రోజుల్లోనే కనపడడం సహజం. మీరు ప్రెగ్నెంట్ ఏమో అని మీకు అనుమానంగా ఉంటే మీకు కూడా ఈ లక్షణాలు ఉన్నాయో లేదో చెక్ చేసుకోండి. కానీ అందరికీ ఈ లక్షణాలు ఉంటాయన్న రూలేమీ లేదు. ఒక్కొక్కరి శరీర తత్వాన్ని బట్టి ఒక్కొక్కరికి ఒక్కో లాగా అనిపించడం సహజం.. అయితే ఏది ఏమైనా ఇలాంటివి కూడా ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అని చెప్పడానికి కొన్ని రకాల లక్షణాలు అని, వీటిని కూడా తెలుసుకుని ఉండడం ఎప్పటికైనా మంచిదే కదా..మొదటగా ఎక్కువసార్లు టాయిలెట్ కి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు కారణం యుటెరస్ బ్లాడర్ మీద ఒత్తిడి పెట్టడం వల్ల ఇలా జరుగుతుంది.

ఇక యుటెరస్ సైజు పెరిగే కొద్దీ సమస్య కూడా పెరుగుతుంది. అలాగే ప్రెగ్నెన్సీ మొదట్లో వజైనల్ డిశ్చార్జ్ కూడా కామనే. కానీ మొదటి మూడు నెలల్లో చాలామందికి ఎల్లో అలాగే వైట్ కలర్ లో డిశ్చార్జ్ అవుతుంది. ఇది హార్మోన్ అసమతుల్యత వల్ల జరుగుతుంది. ఇక శరీర ఉష్ణోగ్రత కూడా కొద్దిగా ఎక్కువగానే ఉంటుంది. అంటే అటు జ్వరం వచ్చిన అంత కాకపోయినా, తాకితే వేడిగా అనిపించవచ్చు. అయితే అందరికీ ఇలా జరగక పోవచ్చు కానీ జరిగినా కంగారు పడవలసినంత అవసరం అయితే ఏమీ లేదు.. ఇక ప్రెగ్నెన్సీ వస్తుందన్న టైం లో ఎక్కువగా తలనొప్పి నుండి పీరియడ్స్ టైం లో వచ్చే క్రాంప్స్ వరకు రకరకాలుగా అనిపిస్తూ ఉంటుంది. ఇది హార్మోనల్ చేంజ్ వల్ల అబ్డామినల్ క్రాంపింగ్ ను కూడా ఎక్స్పీరియన్స్ చేయవచ్చు. ఇక కళ్ళు తిరగడం, నీరసంగా అనిపించడం వంటివి కూడా ప్రెగ్నెన్సీ లో కనిపించవచ్చు.. నీరసం అనేది మొదటి నెల నుండి నెలలు నిండే వరకు కూడా అవకాశాలు ఉన్నాయి.. మొదటి రోజుల్లో కొద్దిగా స్పాటింగ్ కూడా కనిపించవచ్చు. ఇందులో గర్భం పోయిందేమో అన్న ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీనిని ఇంప్లాంటేషన్ బ్లీడింగ్ అంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే ఫర్టిలైజర్ ఎగ్ యుటెరస్ లైనింగ్ కు అతుకున్నప్పుడు ఒక్కోసారి ఇలా జరగవచ్చు. ఇక రోజుల తరబడి అలాగే ఉంటే ఖచ్చితంగా డాక్టర్ ను కలవాల్సి ఉంటుంది..

## ఈ పచ్చడి తింటే కలిగే ప్రయోజనాలు తెలుసుకోండి...



మామిడికాయను కడిగి కాయను బాగా తుడిచి ముక్కలు కింద కొట్టి, మెంతి గుండ, కారం నూనె ఇలా కావలసిన పదార్థాలు తో కలిపి తయారు చేసుకోని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. ఎన్ని ఏళ్లు అలా వది లేసిన అవి పాడై పోకుండా ఉంటాయి ఈ పచ్చడి వల్ల ఇంకా లాభాలు ఉన్నాయి.ఇది ఆరోగ్యానికి చాలా మంచిది అని న్యూట్రిషనిస్ట్ చెప్పడం జరిగింది. ఇది బ్లోటింగ్ వంటి తగ్గించడం మాత్రమే కాకుండా ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. అలాగే కొవ్వు కూడా పూర్తిగా కరిగించడానికి ఉపయోగ పడుతుంది.పచ్చడి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది అని నిపుణులు అంటున్నారు. ఇది పీహెచ్ లెవల్స్ ను తగ్గిస్తుంది మరియు ఇమ్యూనిటి ని పెంచుతుంది దీని కారణంగా చెడు బ్యాక్టీరియా ఉండడానికి వీలు అవ్వదు తద్వారా మీ రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల సరిగా డైజేషన్ కూడా అవుతుంది అయితే చాలా మంది రోటి లో కానీ రైస్ లో కానీ ఈ పచ్చడిని తీసుకోవడం మనం చూస్తూ ఉంటాం అయితే ఫైబర్ కలిగి ఉన్న రోటీ లేదా రైస్ లో ఈ పచ్చడిని తీసుకోవడం వల్ల జీర్ణం సరిగా అవుతుందని దీని వెనకాల ఉండే నిజం. కాబట్టి అరుగుదల సమస్యలు తొలగించుకోవడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది. ఎప్పుడైనా డైజేషన్ సరిగ్గా అవ్వ లేదని మీకు అనిపిస్తే కొద్దిగా పచ్చడి తీసుకుంటే కూడా బాగుంటుంది. కాబట్టి మీరు ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల లాభం కూడా పొందొచ్చు.దీనితో మీ జీర్ణ సమస్యలు తగ్గి పోతాయి. పైగా మంచిగా జీర్ణం అవ్వడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది.మీ ఒంట్లో విటమిన్స్ తక్కువగా ఉంటే మీరు ఇంట్లో తయారు చేసిన ఈ పచ్చడి తింటే తప్పకుండా మీ ఇంట్లో విటమిన్ బి మరియు విటమిన్ డి3 ప్రొడక్షన్ జరుగుతుంది. ఈ పచ్చడి తీసుకోవడం వల్ల ఈ విటమిన్స్ ఒంట్లో చేరడానికి ప్రోత్సాహకరంగా ఉంటుంది కనుక విటమిన్స్ పొందడానికి మీరు పచ్చడిని ఉపయోగించ వచ్చు.పచ్చళ్ళు తీసుకోవడం వల్ల మనకి అవసరమైన ఎ 12 మరియు విటమిన్ డి 3 ప్రొడక్షన్ జరుగుతుంది

## పీరియడ్స్ సమయంలో వాక్సిన్ తీసుకోవచ్చా..?



ప్రపంచంలో ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెట్టిన వ్యాధి కరోనా.. దీనివల్ల యావత్ ప్రపంచం స్తంభించిపోయింది.. ఒక టైంలో ప్రపంచం అంతమైపోతుందన్న సందేహం కూడా కలిగింది.. మన దేశంలోనే కాదు ప్రపంచ మొత్తం కూడా లాక్ డౌన్ అనే పద్ధతిని ప్రవేశ పెట్టి ఈ మహమ్మారిని పారద్రోలాలని ప్రయత్నం చేశారు.. ఇందులో దాదాపు సగం వరకు సక్సెస్ అయినా మళ్లీ ఇప్పుడు రెండో దశ రూపంలో ఈ మహమ్మారి మళ్లీ ఈ ప్రపంచాన్ని వణికిస్తోంది.. ఇంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా గుడ్ న్యూస్ ఏమిటంటే ఈ మహమ్మారి వ్యాక్సిన్ ని కనిపెట్టడం.. మొదటి దశలో ఈ మహమ్మారిని ఎదుర్కొనేందుకు మన దగ్గర సరైన ఆయుధం లేదు కానీ రెండోదశలో సరైన ఆయుధం ఇప్పుడు వ్యాక్సిన్ రూపంలో మన చేతిలో ఉంది.. ఇప్పటివరకు 40 ఏళ్ల పైబడిన వారు ఈ వ్యాక్సిన్ ని రెండు దశలుగా అందుకోగా, ఈ మే 1 నుంచి 18 సంవత్సరాలు పైబడినవారికి ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ నీ అందజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.. ఈ నేపథ్యంలో కొంతమంది మనసులో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. అందులో కొన్ని ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం తెలుసుకుందాం..18 సంవత్సరాల పైబడిన పెళ్లికాని అమ్మాయిలు ఈ వ్యాక్సిన్ ను తీసుకోవచ్చా అనే ప్రశ్న ప్రతి ఒక్క అమ్మాయి లో ఉత్పన్నమవగా డాక్టర్లు తమ విడత రాగానే వెంటనే వ్యాక్సిన్ ని తీసుకోవాలని సూచిస్తున్నారు.. పెళ్లై పిల్లలు ఉన్న స్త్రీలు కూడా ఈ వ్యాక్సిన్ కి అర్హులు అంటున్నారు.. ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకునేవారు ఈ వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత గాని, ముందు గాని మూడు నెలల గ్యాప్ మెయింటైన్ చేయాలి అని చెప్తున్నారు.. అలాగే కృత్రిమ గర్భధారణ కోసం ప్రయత్నిస్తున్న వారు ఈ వ్యాక్సిన్ తీసుకోవద్దు.. మీ డాక్టర్ను సంప్రదించి దీని మీద ఒక నిర్ణయం తీసుకోమని సూచిస్తున్నారు నిపుణులు.. అలాగే పీరియడ్స్ ఉన్న టైంలో ఈ వ్యాక్సిన్ ను తీసుకువచ్చా అంటే నిరభ్యంతరంగా తీసుకోవచ్చు అని చెబుతున్నారు..

## చాక్లెట్స్ తింటే లైంగిక సమస్యలు తగ్గుతాయా?



చాక్లెట్స్ అంటే ఇష్టపడని వాళ్ళు ఉండరేమో.. వయస్సు తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ చాక్లెట్స్ ను తింటారు.. ఆకర్షించే ఆకారం, రుచి అలా ఉంటుంది..అందుకే ఇప్పుడు చాలా మంది తమ సన్నిహితులను కలుసుకోవాలని అనుకుంటే తియ్యని అనుభూతి పంచుకుందాం అంటూ చాక్లెట్స్ ను తింటారు. ఇలా ఒక్కటేమిటి ఎన్నో శుభకార్యాలకు వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఏదైనా ప్రయోజనం ఉందా.. ఎటువంటి లాభ నష్టాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. చాక్లెట్స్ ను తీసుకోవడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే డార్క్ చాక్లెట్స్ వల్ల చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయట అవేంటో ఇపుడు ఒకసారి చూద్దాం.. మానసిక ఒత్తిడి, మెదడు చురుగ్గా పని చేయడంలో ఉపయోగపడుతుంది. చాక్లెట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. శరీరంలో ఎన్నో రకాల వ్యాధులతో పోరాడటంతోపాటు ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. డార్క్ చాక్లెట్స్‌లో ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి సహజంగా పండ్లు, కూరగాయలు, ధాన్యాలలో లభిస్తాయి. గుండె సంబంధిత సమస్యలు, రక్తప్రసరణ, నాడీ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.. చర్మం యొక్క రంగును కూడా పెంచడంలో ఈ చాక్లెట్స్ మంచి మెడిసిన్..కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు సమస్యను అరికడుతుంది. మెదడులో ఆనందాన్ని కలిగేం ఎండోర్ఫిన్లను రిలీజ్ చేస్తుంది. మహిళలు పీరియడ్స్ సమయంలో చాలా డల్‌గా ఉంటుంది. ఆ సమయంలో డార్క్ చాక్లెట్ తినడం చాలా మంచిది. డార్క్ చాక్లెట్‌లో షుగర్ స్థాయి కూడా తక్కువగానే ఉంటుంది. డార్క్ చాక్లెట్లు చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగిస్తారని జర్మన్ పరిశోధకులు వెల్లడించారు. చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్స్ అల్ట్రావయోలెట్ రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.. దాంతో చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది.మెదడులో ఉండే సెరటోనిక్ హార్మోన్ స్థాయిని పెంచి మనసులో రేకెత్తె ఆందోళనను తగ్గిస్తుంది.. బరువు తగ్గాలని భావించే వారు ఈ చాక్లెట్స్ ను తినవచ్చు.. అన్నిటి కన్నా ముఖ్యమైన మగవాళ్ళకి శృంగార సామర్థ్యం పెంచేందుకు ఇవి అద్భుతమైన మెడిసిన్..

## వ్యాక్సిన్ పడితేనే డేటింగ్!



ఇప్పుడంతా కరోనా కాలం. చేయి చేయి కలపలేం... మాస్క్ లేకుండా మాట్లాడలేం. మనిషిని మనిషి ముట్టుకోవాలంటేనే 'చచ్చేంత' భయం. అది బయటవారినైనా... మనసుకు నచ్చినవారైనా భౌతిక దూరం తప్పనిసరైపోయిన దుస్థితి. ఇప్పటికే 'లిప్ లాక్'లు తగ్గి... 'లాక్‌డౌన్లు' ఎంటరయ్యి ఏడాది దాటిపోయింది. ప్రేమ జంటలు... కొత్త జతగాడిని కోరుకొనేవారు... ఓ ముద్దూ ముచ్చట లేకుండా ఎన్ని రోజులని విరహ తాపంతో నెట్టుకొస్తారు..! అందుకే మళ్లీ డేటింగ్ యాప్‌ల్లో బిజీ అయిపోయారు. సరైన జతగాడిని వెతుక్కొనే పనిలో సరికొత్త నిబంధనలనూ తీసుకొచ్చారు. అదేంటంటే... 'వ్యాక్సిన్ వేయించుకొంటేనే డేటింగ్' అని! లండన్‌కు చెందిన 'ఎలేట్ డేట్' తాజా పరిశోధన ప్రకారం... వ్యాక్సిన్ తీసుకోనివారితో డేటింగ్ చేసేది లేదని 60 శాతం మంది తేల్చి చెప్పేశారట! మెచ్చినవారితో సరదాగా డిన్నర్‌కు వెళ్లాలన్నా... సహజీవనం చేయాలనుకున్నా... లేదంటే జీవిత భాగస్వామి కోసం వెతకాలన్నా కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న వారితోనట! డేటింగ్ యాప్స్‌లో ఈ ట్రెండ్ ఇటీవల అనూహ్యంగా 238 శాతం పెరిగిందట! దీంతో 'టిండర్, ఓకే కుపిడ్, కాఫీ మీట్స్, బంబుల్' తదితర చాలా డేటింగ్ యాప్స్ యూజర్స్ అభిరుచులు, ఆశిస్తున్న అంశాల్లో 'వ్యాక్సిన్'కు కూడా చోటు కల్పించాయి. అంటే 'వ్యాక్సిన్ తీసుకున్నారా..? తీసుకోవాలనుకొంటున్నారా? లేదా?' అనే డ్రాప్‌డౌన్ తరహా బాక్స్‌లు జతచేసినట్టు ప్రముఖ ఆంగ్ల పత్రిక 'గార్డియన్' తన కథనంలో పేర్కొంది. "అరవై శాతానికి పైగా యూజర్లు వ్యాక్సిన్ వేసుకొంటేనే డేటింగ్‌కు సై అంటున్నట్టు మా పరిశోధనలో తేలింది. 'వ్యాక్సినేషన్, యాంటీబీడీస్, షాట్స్'... పదాలు ఇప్పుడు కొత్తగా వచ్చి చేరాయి" అంటారు 'ఎలేట్ డేటింగ్' యాప్ యజమాని సంజయ్ పాంచాల్. అమెరికాలో అయితే సిరంజి ఎమోజీ బాగా ట్రెండ్ అవుతుందట. ఇక 'డబుల్ డోస్' వ్యాక్సిన్ తీసుకున్నట్టు మీ ప్రొఫైల్‌లో ఉంటే ప్రపోజల్స్ కూడా రెట్టింపు స్థాయిలో వస్తున్నాయట. అలాగే కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న యూజర్లకు లైక్‌లు కూడా అధికంగా ఉంటున్నాయని 'ఓకే కుపిడ్' సంస్థ తెలిపింది. అసలు వేక్సినే వద్దనేవారి వంక ఎవరూ చూడడంలేదట. మొత్తంమీద డేటింగ్ యాప్స్ యూజర్లు 'వ్యాక్సిన్ వేసుకున్నావారు'... 'వేసుకోనివారు'గా విడిపోయారు. మరి మీరు?

## వర్క్ ఫ్రమ్ హోమ్ సూట్



'వర్క్ ఫ్రమ్ హోమ్'... లాక్‌డౌన్‌ల పరంపరలో దాదాపు ఉద్యోగస్తులందరికీ అనుభవంలోకి వచ్చిన 'ట్రెండ్' ఇది. ఆఫీసుకు వెళ్లేటప్పుడంటే లెక్కకు మించిన వెరైటీ డ్రెస్సులున్నాయి. వారిని ఆకట్టుకొనేందుకు ఫ్యాషన్ బ్రాండ్స్ ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లతో మార్కెట్‌ను ముంచెత్తాయి. మరి ఇప్పుడు చాలామంది ఇంట్లో కూర్చొనే కదా పని చేసేది! అలాంటప్పుడు ఇక రంగురంగుల డ్రెస్‌ల అవసరమేముంటుంది? నైట్ డ్రెస్‌లాంటివేవో వేసుకుని 'వర్క్ ఫ్రమ్ హోమ్' నడిపించేయచ్చు కదా! నిజమే! కానీ 'జూమ్' మీటింగ్‌లు తాజా వర్క్ కల్చర్‌లో భాగమైపోయాయి. అదే సమయంలో గంటలకు గంటలు కదలకుండా ఒకేచోట కూర్చొని పని చేయాల్సిన పరిస్థితులు వచ్చిపడ్డాయి.

అలాంటప్పుడు సౌకర్యవంతమైన, ధారాళంగా గాలి ఆడే దుస్తులు ధరించకపోతే ఇంట్లోనే ఉన్నా కొత్త సమస్యలు తలెత్తుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొనే ఇప్పుడు ఫ్యాషన్ డిజైనర్లు నయా వెరైటీలు తీసుకువస్తున్నారు. అలాంటి సరికొత్త కలెక్షనే ప్రముఖ డిజైనర్ రీతూ కుమార్ రూపొందించిన 'బేసిక్స్'. పని ప్రదేశం మారినప్పుడు దానికి తగినట్టుగా వస్త్రధారణ కూడా మారాలంటారు ఆమె. ఆ క్రమంలోనే సంప్రదాయ, పాశ్చాత్య మేళవింపుతో ఈ నయా కలెక్షన్ తెచ్చారు. సౌకర్యంతో పాటు మన్నిక, నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్ వీటి ప్రత్యేకత.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో డ్రెస్సులు..



ప్రస్తుతం పెరిగిపోతున్న కాలుష్యం ఆ యువతుల మనసును కదిలించాయి. కాలుష్యంతో ఏర్పడే సమస్యల గురించి ప్రపంచ పర్యావరణ వేత్తల ఆందోళనను ఆ నేజిరియా యువతులను తాకాయి. దీంతో వారు ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు నడుం బిగించారు. వాడి పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో ఫ్యాషన్ బుల్ డ్రెస్సులు, బ్యాగులు రూపొందిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. నైజీరియాకు చెందిన 15 ఏళ్ల ఎసోహి ఒజిగ్బో 'ట్రాషన్ షో' ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఎలా నివారించవచ్చనే విషయాన్ని చెబుతుంది.నైజీరియాలోని లాగోస్ నగరానికి చెందిన కొంతమంది టీనేజర్లు ఎసోహి ఒజిగ్బో నాయకత్వంలో ఒక బృందంగా ఏర్పడి ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఓ కార్యక్రమం చేపట్టారు. చెత్తడబ్బ, డ్రైనేజీ నీళ్లల్లో తేలియాడే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను జాగ్రత్తలు పాటిస్తూ సేకరించి, ఉపయోగపడే వస్తువులు, ఫ్యాషనబుల్ దుస్తులను తయారు చేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాల డ్రస్‌లను 'గ్రీన్ ఫింగర్స్ వైల్డ్ లైఫ్' అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'ట్రాషన్ షో' పేరిట ప్రదర్శించారు. వినూత్న ఐడియాతో వీరు రూపొందించిన ఈ ప్లాస్టిక్ వస్త్రాలు అందర్ని ఆకర్షిస్తున్నాయి. ఈ షోలో ఫ్యాషన్ డ్రెస్సుల మాదిరిగానే ప్లాస్టిక్ వ్యర్థాలతో రంగురంగుల షాపింగ్ బ్యాగ్స్, చెత్తడబ్బల వంటి వాటినీ తయారు చేసి షాపింగ్ మాల్స్ వద్ద విక్రయిస్తున్నారు. ఇక ఈ విషయం పై ఒజిగ్బో.. ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. లాగోస్ నగరం వాణిజ్య రాజధాని కావడంతో ఇక్కడ నివసించే జనాభాకు తగ్గట్టు ప్లాస్టిక్ వాడకం కూడా అధికంగా ఉంటుంది. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు చిన్న చిన్న డ్రైనేజీల నుంచి నదులు, సముద్రాల్లో నీటి ప్రవాహానికి అడ్డుపడుతూ.. మరోపక్క నీటిపై చాపలా తేలుతున్నాయి. ఫలితంగా జలచరాల మనుగడకు ముప్పుగా ఉన్నాయి. . రోజురోజుకి ఈ సమస్య పెరుగుతుందే కానీ తగ్గడంలేదు. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలని ఆలోచించాం. ఈ క్రమంలోనే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరించి .. శుభ్రంగా కడిగి వాటిని చిన్నచిన్న ముక్కలుగా కత్తిరించి ఫ్యాబ్రిక్ తో కలిపి కుట్టి మోడల్ వస్త్రాలు, బ్యాగులు రూపొందిస్తున్నాం. మేము రూపొందించిన వాటిని ప్రదర్శించేందుకు ట్రాషన్ షో మంచి వేదిక అయింది. మేమంతా టీనేజర్లం.. ఈ ప్రపంచాన్ని మార్చగల శక్తి మాలో ఉంది. అందుకే స్వీడిష్ పర్యావరణ కార్యకర్త గ్రేటా థన్ బర్గ్ స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ముందుకు సాగుతున్నాము" అని చెప్పారు.

## ఈ చిట్కాలతో మీ జుట్టు నల్లగా నిగ నిగలాడటం ఖాయం....



అర కప్పు వేయించిన దాల్చిన చెక్క పొడి తీసుకోని అందులో అర కప్పు క్యారియల్ ఆయిల్ కానీ, కండిషనర్ కానీ కలపండి. ఈ మిశ్రమాన్ని మీ తడి జుట్టుకి అప్లై చేయండి.ఒక గంట అలాగే వదిలేసి ఆ తరువాత కడిగేయండి.ఇలా రోజు చేస్తే జుట్టు నిగ నిగ లాడుతుంది.అలాగే రెండు కప్పుల నీరు తీసుకోని ఆ నీటిలో అర కప్పు చామోమిల్ టీ ఆకులు వేసి మరిగించి ఒక గంట మూత పెట్టి అలా వదిలేయండి. ఇక ఆ మిశ్రమం పూర్తిగా చల్లారిన తరువాత మీ జుట్టునంత ఒక సారి తడపండి.ఇప్పుడు ఈ తడి జుట్టు మీద ఈ టీని కనీసం పది సార్లు పోయండి.ఆ తరువాత చల్లని నీటితో జుట్టుని వాష్ చెయ్యండి. రెండు కప్పుల నీటిని మరిగించి అందులో రెండు టేబుల్ స్పూన్ల కాఫీ పౌడర్ వేసి బాగా కలిపి మూత పెట్టేయండి. డికాషన్ బాగా స్ట్రాంగ్ గా ఉండాలి. ఇది చల్లారాక అందులో కొద్దిగా హెయిర్ కండిషనర్ వేయండి.ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్ లో పోసి జుట్టు మీద స్ప్రే చేస్తూ జుట్టు అంతా ఈ మిశ్రమం తో కవర్ చేయండి.ఒక గంట అలాగే వదిలేయండి. ఆ తరువాత చల్లని నీటితో హెయిర్ వాష్ చేసేసుకోండి.

ఒక కప్పు నీటిలో నాలుగు టేబుల్ స్పూన్ల ప్యూర్ హెన్నా పౌడర్ ని కలిపి ఎనిమిది గంటలు నానబెట్టండి. రాత్రంతా కూడా ఉంచవచ్చు. మరునాడు పొద్దున్న రెండు టీ స్పూన్ల బ్లాక్ టీ ఆకులని నీటిలో మరిగించి ఆ నీటిని చల్లారనివ్వండి.చల్లారాక, ఆ నీటిని హెన్నా పేస్ట్ లో కలపండి.ఇప్పుడు ఈ మిశ్రమంలో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం, ఒక టేబుల్ స్పూన్ ఉసిరి పొడి కలపండి.అన్నీ బాగా కలిసి స్మూత్ పేస్ట్ వచ్చే వరకూ కలపండి.చేతులకి గ్లోవ్స్ వేసుకుని అప్లికేటర్ బ్రష్ తో ఈ పేస్ట్ ని జుట్టుకి పట్టించండి.ఒక గంట అలాగే వదిలేయండి.ఆ తరువాత మైల్డ్, సల్ఫేట్ ఫ్రీ షాంపూ తో తల స్నానం చేసుకోండి. ఇలా నెలకోసారి తల స్నానం చేస్తే జుట్టు నిగారిస్తుంది.



# సినిమా





## పెళ్లెప్పుడో చెప్పిన విశ్వక్ సేన్.. వెయిటింగ్ అంటున్న ఫ్యాన్స్

టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఇతనిని చూస్తే యాటిట్యూడ్ ఎక్కువ అని చాలా మంది అనుకుంటారు. పలు వివాదాలలో కూడా విశ్వక్ యాటిట్యూడ్ చూపించాడు అని కొందరు చెప్పుకొస్తుంటారు. అయితే మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయస్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్లెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.



## రొమాంటిక్ కామెడీగా 'సింగిల్'

తెలుగు హీరోల్లో శ్రీ విష్ణు కాస్త డిఫరెంట్ మూవీస్ చేస్తూ అలరిస్తుంటాడు. గతేడాది 'స్వాగ్' అనే ప్రయోగాత్మక సినిమా చేశాడు. కానీ ఇది జనాలకు నచ్చలేదు. దీంతో తనకు అచ్చొచ్చిన కామెడీనే మళ్లీ నమ్ముకున్నాడు. అలా చేసిన మూవీ 'సింగిల్'. మే 9న రిలీజ్ కాబోతున్న ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ సినిమా ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. దీనిబట్టి చూస్తే.. సింగిల్ గా ఉండే శ్రీ విష్ణు జీవితంలోకి ఇద్దరమ్మాయిలు వస్తారు. తర్వాత వాళ్లతో ప్రేమ, రొమాన్స్, గొడవలు.. చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.ల ట్రైలర్ లో కామెడీ బాగుంది. జోకులు బాగానే పేలాయి. చూస్తుంటే శ్రీ విష్ణు మరో హిట్ కొడతాడేమో అనిపిస్తుంది. రీసెంట్ గా వైరల్ అయిన బుల్లిరాజు అలియాస్ రేవంత్ ఈ సినిమాలోనూ నటించాడు. గీతా ఆర్ట్స్ సంస్థ దీన్ని నిర్మించగా.. కార్తీక్ రాజ్ దర్శకుడు. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లు.



## మరోసారి వార్తలలోకి రాజమౌళి మహాభారతం.. ఆ ముగ్గురు హీరోలు ఫిక్స్ అయినట్టేనా?

భారతీయ సినిమా ముఖ చిత్రాన్ని మార్చేసిన టాలీవుడ్ దర్శకుడు రాజమౌళి. ఆయన కెరీర్‌లో ఒక్కటంటే ఒక్క ఫ్లాప్ లేదు. తీసిన ప్రతి సినిమా సెన్సేషన్. సినిమా సినిమాకి అంచనాలని పెంచేస్తూ హాలీవుడ్ రేంజ్‌లో చిత్రాలు తెరకెక్కిస్తున్నారు జక్కన్న. చివరిగా రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ చిత్రం తెలుగు సినిమాని ప్రపంచంలో ఇంకా పై స్థాయికి తీసుకెళ్లింది అని చెప్పవచ్చు. ప్రస్తుతం రాజమౌళి.. మహేష్ బాబుతో కలిసి క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీ హాలీవుడ్ స్టాండర్డ్స్‌లో ఉంటుందని తెలుస్తుంది. ఇప్పటికే తొలి షెడ్యూల్ పూర్తి కాగా, మరి కొద్ది రోజులలో రెండో షెడ్యూల్ స్టార్ట్ చేయనున్నాడు. అయితే రాజమౌళి ఎన్ని చిత్రాలు చేసిన ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ ఒకటి ఉంది. అది మరెదో కాదు మహాభారతం. ఎన్నో ఏళ్ళు క్రితమే రాజమౌళి మహాభారత కావ్యాన్ని తెరకెక్కించడం తన జీవిత లక్ష్యం అని చెప్పుకొచ్చారు. ఇది చేయడానికి చాలా సమయం పడుతుందన్నారు. జక్కన్నకి మన పురాణాలు, ఇతిహాసాలు పట్ల ఉన్న గ్రిప్ ఉండడంతో మహాభారతాన్ని చాలా అద్భుతంగా తెరకెక్కిస్తాడని అందరు అనుకుంటున్నారు. ఆరు సంవత్సరాలు పాటు నాలుగు భాగాలుగా ఈ ప్రాజెక్ట్ చేయనున్నారని, ఇందులో సూపర్ స్టార్స్ భాగం కానున్నారని టాక్స్ వినిపిస్తున్నాయి. రాజమౌళి, మహాభారతం చేస్తే ఇందులో రామ్ చరణ్, ఎన్టీఆర్ ఫిక్స్ అని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఇక తాజాగా మరో నటుడి పేరు కూడా ఫిక్స్ అయింది. హిట్ 3 ది థర్డ్ కేస్ ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా దర్శక ధీర రాజమౌళితో పాటు హిట్ 1, 2 హీరోలు విశ్వక్ సేన్, అడివి శేష్ గెస్టులుగా హాజరయ్యారు. కలర్‌ఫుల్ గా జరిగిన వేడుకలో యాంకర్ సుమ సరదాగా నిర్వహించిన స్టేజి ఇంటర్వ్యూలో ఒక ఆసక్తికరమైన అప్డేట్ రాబట్టింది. రాజమౌళి డ్రీం ప్రాజెక్టు అయిన మహాభారతంలో నాని క్యారక్టర్ ఫిక్స్ అయిందని రూమర్స్ వస్తున్నాయి. ఇది నిజమేనా అని సుమ ప్రశ్నించింది. దానికి జక్కన్న టక్కున బదులిస్తూ నాని డెఫినిట్ గా ఉంటాడని చెప్పడంతో ప్రాంగణంలో ఉన్న ఆడియన్స్ చప్పట్లతో హోరెత్తిపోయింది. పాత్ర ఏంటనేది రివీల్ చేయకపోయిన, జక్కన్న డ్రీమ్ ప్రాజెక్ట్ లో నాని ఉంటాడని తెలియడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇక నానికి ఏ పాత్ర అయితే బాగుంటుందో అని ఆలోచనలు చేస్తున్నారు.



## నేను కొందరిని బాధపెట్టాను

### శ్రుతి హాసన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

శ్రుతి హాసన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. కమల్ హాసన్ వారసురాలిగా సినీ ఇండస్ట్రీలోకి వచ్చింది. కెరియర్ తొలినాళ్లలో వరుస ఫెయిల్యూర్స్‌తో ఇబ్బందిపడ్డా.. ఆ తర్వాత వరుస హిట్‌లతో అగ్రహీరోయిన్‌గా ఎదిగింది. అయితే, శ్రుతి సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితం, లవ్ ఎఫైర్స్, బ్రేక్‌లతో వార్తల్లో నిలుస్తుంది. ప్రేమ వ్యవహారాలు, బ్రేక్‌లపై సైతం ఎలాంటి దాపరికం లేకుండానే స్పందిస్తూ వస్తుంది. ఇటీవల ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గత సంబంధాలతో పాటు వాటి నుంచి నేర్చుకున్న పాఠాలు చేర్చుకున్నానని వ్యాఖ్యానించింది. ఇటీవల ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఆమె తన గత సంబంధాలు, వాటి వల్ల నేర్చుకున్న పాఠాలు, పశ్చాత్తాపంపై కీలక వ్యాఖ్యలు చేసింది. కొంతమంది చాలా విలువైన వ్యక్తులను బాధపెట్టానని.. అలా చేసి ఉండాల్సి కాదని అనిపిస్తుందని చెప్పింది. దానిపై ప్రస్తుతం బాధపడుతూ.. క్షమాపణలు కోరుంటానని తెలిపింది. మిగతా విషయాల్లో తనకు ఎలాంటి రిగ్రెట్స్ లేవని.. పలుసార్లు సరదాగా, అనాలోచితంగా ప్రవర్తించినా ఇతరులను బాధపెట్టడం మాత్రం బాధ కలిగిస్తుందని పేర్కొంది. తన లవర్ ఎఫైర్స్, బ్రేక్‌లపై స్పందిస్తూ.. అందరి జీవితంలో ఓ ప్రమాదకరమైన మాజీ ప్రేమికుడు ఉంటాడని.. అది తప్ప మిగతా బంధాలను ఎలాంటి పశ్చాత్తాపం లేకుండానే ముగించినట్లు చెప్పింది. తనను చాలామంది ఇతను ఎన్నో బాయ్‌ఫ్రెండ్ అని ప్రశ్నిస్తుంటారని.. వారికి అది కేవలం ఒక నెంబర్ మాత్రమేనని.. తాను మాత్రం కోరుకున్న పొందడంలో విఫలమయ్యాదన్న దానికి గుర్తు మాత్రమేనని.. దాన్ని గురించి సిగ్గుపడనని, మనిషిగా కొంచెం బాధగా ఉంటుందని తెలిపింది.



## అల్లు అర్జున్- అట్లీ ప్రాజెక్ట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్న క్రేజీ హీరోయన్

తెలుగు చిత్రం సీతారామంతో వెలుగులోకి వచ్చిన నటి మృణాల్ ఠాకూర్. అంతకుముందు హిందీ, మరాఠీ తదితర చిత్రాల్లో నటించారు. అయితే సీతారామం చిత్రం ఈమెని తెలుగులో స్టార్ హీరోయిన్‌ను చేసింది. అంతేకాకుండా తమిళం లోను పాపులర్ చేసింది. ఆమె నటించిన మరో చిత్రం హాయ్ నాన్న. నాని కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన నటించిన ఫ్యామిలీ స్టార్ చిత్రం నిరాశ పచడంతో క్రేజ్ ఒకసారిగా తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా మొఖం దాటేసాయి. అదేవిధంగా హిందీలో లస్ట్ స్టోరీస్ చిత్రంలో మెప్పించిన ఈ బ్యూటీ తెలుగులో అడివి శేష్ చిత్రం డెకాయిట్‌లో నటిస్తున్నారు. తాజాగా ప్రభాస్‌కు జతగా స్పిరిట్ చిత్రంలో నటించే అవకాశం తలుపు తట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ అమ్మడికి మరో లక్కీ సాంగ్స్ వరించిందని తాజాగా సామాజి మాధ్యమాల్లో ప్రచారం వైరల్ అవుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప%-% 2 చిత్రంతో పాన్ ఇండియా మార్కెట్‌నే మార్చేశారు. ఆయనకు డైరెక్ట్‌గా కోలీవుడ్‌లా ఒక చిత్రం చేయాలన్న కోరిక చాలాకాలంగా ఉంది. అలా లింగు స్వామి దర్శకత్వంలో చిత్రం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే, కారణాలు ఏమైనా ఆ చిత్రం సెట్ పైకి వెళ్లలేదు. అలాంటిది తాజాగా అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండియా చిత్రం చేయడానికి అల్లు అర్జున్ సిద్ధమయ్యారు. అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో భారీ బడ్జెట్లో రూపొందుతున్న ఈ చిత్రంలో ముగ్గురు కథానాయకలు ఉంటారని సమాచారం. అందుకోసం జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, దిశా పటానితో చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తాజాగా ఈ లిస్టులో నటి మణాల్ ఠాగూర్ ముందు వరుసలో చేరినట్లు తెలిసింది. ఈమె ఈ క్రేజీ చిత్రంలో నటించడం దాదాపు ఖరారు అయినట్టు, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.




Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.